PDF Compressor Free Version

www.lawyerteluguweekly.com

లాయర్

జె.కె.రెడ్డి ప్రత్యేకం 15.03.2013



## సేవాతత్పరుడు.. స్నేహబాంధవుడు...

# కోదండరాముడు

జె.కె.రెడ్డి. ఈ పేరుకంటే ఆయనని ఓ.కే రెడ్డి అని సంబోధిస్తే బాగుంటుందేమో. ఎవరు ఏ సహాయం కోరి వచ్చినా ముందుగా ఫోన్‌చేతికి తీసుకునే అతి అరుదైన వ్యక్తులలో జె.కె.రెడ్డి ఒకడు. ఆయన స్నేహాన్ని, ఆయన వాత్సల్యాన్ని పొందిన వారెవరైనా జీవితకాలం ఆయనను విడిచిపెట్టే ప్రసక్తేలేదు. ఆయనతో మిత్ర బంధాన్ని పెనవేసుకుంటే ఆ బంధం ఒక అపురూప బంధంగా నిలిచిపోవలసిందే.

నెల్లూరుజిల్లా ఇందుకూరుపేట మండలం జగదేవిపేట(గ్రామంలో జక్కారంగారెడ్డి, కామేశ్వరమ్మల రెండవ సంతానంగా **1941** డిసెంబర్ 23వ జన్మించాడు జక్కా కోదండరామిరెడ్డి. ఆయన బాల్య విద్యాభ్యాసమంతా తన స్వగ్రామం జగదేవిపేటలోనే గడిచింది. చిన్నతనం నుండే ఆయన ఆలోచనలు పెద్దవిగానే వుండేవి. జీవితంలో ఏదో సాధించాలి, సంపాదించాలి అన్నవి ఆయన లక్ష్యాలు. కేవలం డబ్బు సంపాదించడమే కాకుండా అందరిలో ఒక్కడిలా కాక కొందరిలో ఒక్కడిలా వుండాలనేదే ఆయన ధ్యేయం. ఈ సమాజం మనకేం ఇచ్చిందనడానికన్నా మనమేం ఇస్తున్నాం అని ఆలోచించే వ్యక్తిత్వం జె.కె.రెడ్డిది. తండ్రిలా రైతుగా గ్రామంలో వుండడం, అన్న రాధాకృష్ణారెడ్డిలా ప్రభుత్వ కొలువులో స్థిరపడిపోవడం ఆయనకి అస్సలు ఇష్టంలేదు.

తనదైన మార్గాన్ని ఎన్నుకుని *1973*లో కాంట్రాక్టు రంగంవైపు దృష్టి మరల్చాడు. తన మేనమామ వద్ద ఆ రంగంలో తర్ఫీదు పొందాడు. కాలగమనంలో తన సొంత పేరుతోనే జె.కె. కన్‌స్ట్రక్షన్స్‌ని స్థాపించి అనతికాలంలోనే ఆసంస్థకీ సంస్థతో పాటు తనకీ గుర్తింపును తెచ్చుకున్నాడు. కష్టపడి పనిచేయడం ఆయనకి ఎంత ఇష్టమో, కష్టించి పనిచేసేవాళ్ళన్నా ఆయనకి అంతే ప్రేమ. కష్టం విలువ తెలిసిన వ్యక్తిగా తన జీవితంలోని ఎన్నో అనుభవాలకు ఆయన తరచూ తన మిత్రులతో పంచుకుంటుంటాడు.

*1963*లో సులోచనమ్మని పరిణయమాడి ఇద్దరు కుమారులు ఒక కుమార్తెకు జన్మనిచ్చాడు. *1982* ప్రాంతంలో నందమూరి తారకరామారావు తెలుగుదేశంపార్టీని నెలకొల్పి రాజకీయాలలో సంచలనాలు సృష్టిస్తున్న తరుణంలో పాలిటిక్స్‌పై దృష్టిపెట్టాడు జె.కె.రెడ్డి. ఇందిరాగాంధీ చేపట్టిన సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితుడై కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నాడు. జిల్లాలో కాంగ్రెస్‌పార్టీకి హార్దిక సహాయాన్ని అందించడంతో పాటు, ఆర్థికంగా పార్టీకి అండగా వుండి పార్టీపోషణ భారాన్ని తన భుజస్కందాలపైకెత్తుకుని అతితక్కువ కాలంలోనే ప్రజలలో తనకంటూ ఒక ఇమేజ్‌తో పాటు క్రేజ్‌ను సంపాదించుకున్నాడు. *1987*లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికలలో పోటీచేయడంతో జిల్లా మొత్తం జె.కె.రెడ్డి పేరు మారుమ్రోగిపోవడమే కాకుండా అప్పట్లో ఆయన ఆటోగ్రాఫ్ కోసం యువత పోటీపడేంత హీరో ఇమేజ్‌ని ఆయన పొందగలిగాడు. జె.కె స్పీడును చూసిన జిల్లా కాంగ్రెస్‌లోని ఓ పెద్దతల తలపట్టుక్కూర్చుంది, భవిష్యత్తులో జిల్లా కాంగ్రెస్ పెత్తనమే

(మిగతా IIIవ పేజీలో)

PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 15.03.2013, శుక్రవారం సంపుటి : 32 సంచిక : 41 పేజీలు : 12+8, వెల : ₹ 4

24గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
నెలలు తక్కువ బిడ్డా ?
సంరక్షణ కొరకు...
పుట్టిన పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU)
Dr. T. Ravikumar's
రిచ్ హాస్పిటల్
రవి చిన్నపిల్లల హాస్పిటల్




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి www.lawyerteluguweekly.com



## కిరణ్ - బాబు భాయిభాయి...
# కాంగ్రెస్ పని హోయ్!



### మ్యాచ్ ఫిక్సింగ్ బహిర్గతం

రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులంతా ఓ నాయకుడి ఫోటోను మాత్రం జేబుల్లో పెట్టుకుని తిరగాప్ను. ఆ నాయకుడు రాజీవ్‌గాంధీయో, రాహుల్‌గాంధీయో, రాజశేఖరరెడ్డో అనుకునేరు... ఆయన ఒకప్పుడు కాంగ్రెస్ నాయకుడే కాని ఇప్పుడు కాదు. మరో ప్రాంతీయపార్టీకి ఆయన అధినాయకుడు. ఆ నాయకుడే చంద్రబాబునాయుడు. *1978* ప్రాంతంలో ఆయన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో సినిమాటోగ్రఫి మంత్రిగా పనిచేసారు. ఆరోజు కాంగ్రెస్ ద్వారా మంత్రిపదవి పొందిన విశ్వాసాన్ని ఈరోజు ఆయన చూపిస్తున్నాడు.

ఇప్పటికే ఎన్నోసార్లు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడిపోకుండా కాపాడిన ఆపద్బాంధవుడాయన. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన అన్ని విధాలా సహకారం అందిస్తున్నాడు. ఇప్పుడు కూడా అదేవిధంగా చేయూతను అందించాడు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలుగుదేశంపార్టీ ఒకసారి అవిశ్వాస తీర్మానం పెట్టడం, అది వీగిపోవడం తెలిసిందే! ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయాలు చాలా తారుమారయ్యాయి. కాంగ్రెస్‌లో ప్రజారాజ్యం విలీనం అయ్యింది. అయితే ఆ తర్వాత కాంగ్రెస్‌కు మజ్లిస్‌పార్టీ తన మద్దతు ఉపసంహరించింది. ఇక కాంగ్రెస్ నుండి ఇటీవల పెద్దసంఖ్యలోనే ఎమ్మెల్యేలు బయటకొచ్చి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. శాసనసభలో అవిశ్వాసతీర్మానం అంటూ పెట్టి ప్రభుత్వం పడిపోతుందనే

### కాంగ్రెస్‌కు రక్షకుడు చంద్రబాబే

పరిస్థితి వస్తే కాంగ్రెస్ నుండి ఎక్కువ సంఖ్యలోనే ఎమ్మెల్యేలు బయటకొచ్చే అవకాశాలున్నాయి.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడానికి ఇది సరైన సమయం. కిరణ్ సర్కార్ అరకొర మెజార్టీతో నడుస్తుంది. ఈ దశలో ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం అవిశ్వాసతీర్మానానికి (మిగతా 7వ పేజీలో)

## చెన్నై నెల్లూరీయుల అపూర్వకలయిక
# ఆత్మీయ ఆనంద వేడుక

(వివరాలు 3, 6 & 7 పేజీలలో)




మార్చి 10వ తేదీ చెన్నైలోని ఆంధ్రాక్లబ్‌లో జరిగిన 'మీట్ & గ్రీట్' కార్యక్రమంలో 'లాయర్' పత్రిక సంగ్రాహకుడు తుంగా శివప్రభాత్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, యం.వెంకయ్యనాయుడు, డా॥ సి.యం.కె.రెడ్డి, కె.అనిల్‌కుమార్‌రెడ్డి, వెన్నెలకంటి, ఆడిటర్ జె.కె.రెడ్డి, సింగీతం శ్రీనివాసరావు, కె.నరసారెడ్డి

## ప్రజాబంధుకు...
# హరివిల్లు పురస్కారం

(వివరాలు లోపలి పేజీల్లో)





మా ఆత్మబంధువు
**జె.కె.రెడ్డి గారు**
"జీవిత సాఫల్య పురస్కారం"
అందుకుంటున్న శుభవేళ
మా అభినందనలు.



తుంగా కుటుంబం

PDF Compressor Free Version



## రాజకీయాలలో...
# మలినమంటని నాయకుడు



కొన్ని విషయాలు కఠినంగా వున్నా వాటిని చర్చించుకోవడంలో తప్పులేదు. పొలంలో దిగాక మట్టి అంటకుండా, రాజకీయాలలో దిగాక అవినీతి ఆరోపణలు లేకుండా ఎవరూ బయటకు రాలేరు. అటువంటి నాయకులు చాలా అరుదుగా వుంటారు. ఆ అరుదైన నాయకులలో ఒకడే జె.కె.రెడ్డి. చాలామంది నాయకులు రాజకీయాలలోకి మల్లెపువ్వుల్లాంటి తెల్ల చొక్కాలతో ప్రవేశిస్తారు. కొద్దికాలానికే ఆ చొక్కాలకు అవినీతి బురద అంటుకుని తెలుపు ఎక్కడా కనిపించదు.

కాని జె.కె.రెడ్డి రాజకీయాలలోకి ఎంత స్వచ్ఛంగా, ఎంత పవిత్రంగా ప్రవేశించాడో, అంతే స్వచ్ఛంగా, అంతే పవిత్రంగా బయటకొచ్చాడు. ఆయన వేసుకున్న తెల్లచొక్కాపై ఒక్క మరక కూడా పడలేదు.

రాజకీయాలలో విలువలు, నైతికత నూటికి తొంభైశాతం ఉండుంటే ఈరోజుకి కూడా జె.కె. రాజకీయాలలో వుండేవాడు. అత్యున్నత పదవులలో ఆయనను మనం చూడగలిగేవాళ్లం. రాజకీయాలలో వాటి శాతం చాలా దిగువన వుండబట్టే జె.కె. ఎక్కువకాలం రాజకీయ ప్రయాణం కొనసాగించలేకపోయాడు. నేటి రాజకీయాలకు ఆయన సెట్ కాలేదనే కంటే ఆయన మైండ్‌సెట్‌కు నేటి రాజకీయాలు సెట్ కాలేవనడమే సబబేమో!

రాజకీయాలలోనైనా, వ్యక్తిగత జీవితంలోనైనా ఎంతకాలం వున్నాం, ఎంతకాలం బతికాం అన్నది ముఖ్యం కాదు. ఎంతమంది అభిమానాన్ని సంపాదించుకున్నాం అన్నదే ముఖ్యం. ఆ విషయంలో ధన్యుడు జె.కె.రెడ్డి. ఆయన రాజకీయ జీవితాన్ని వేలెత్తి చూపేవాళ్ళు ఒక్కరూ లేరు. ఆ విషయంలో ఆయన ఇంకా ధన్యుడు. ఐదేళ్ళ పాటు వార్డు కౌన్సిలర్‌గా పనిచేసిన వాళ్లు కూడా కోట్ల రూపాయలు దోచుకుంటున్న కలికాలమిది. కాని జె.కె.రెడ్డి రాజకీయ జీవితంలో టార్చ్‌లైట్లు, పెట్రోమాక్స్ లైట్లు వేసి వెతికినా అటువంటి అక్రమాలు కనిపించవు. ప్రజలకు మంచి చేయడం కోసం ఆయన తన జేబులోని రూపాయినే తీసి ఖర్చుపెట్టాడు. ప్రజల కోసం చేపట్టిన ఎన్నో కార్యక్రమాలను తన సొంత నిధులతోనే ఏర్పాటు చేసాడు. రాజకీయాలలో ఆయనకు ప్రత్యర్థులు, శత్రువులు చాలాతక్కువ. అటువంటివాళ్లు కూడా తనను వేలెత్తి చూపలేనంత స్వచ్ఛంగా రాజకీయ జీవితం గడిపాడు జె.కె.

## ముఖ్యమంత్రులతో దోస్తీ

మాజీముఖ్యమంత్రులు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, నాదెండ్ల భాస్కర్‌రావు, మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిలతో జె.కె.రెడ్డికి అతి సన్నిహిత సంబంధాలుండడంతో పాటు రాష్ట్ర మంత్రివర్గంలో వుంటుండిన మొత్తం మంత్రులందరూ అసెంబ్లీ ప్రాంగణంలో జె.కె. నామస్మరణ చేసేవారంటే వ్యక్తులతో స్నేహసంబంధాలు నెరపడంలో జె.కె.రెడ్డి సమర్థత మనకి అర్థమౌతుంది.

అందరితో మంచిగా అందరిలో మంచిగా ఆయన గుర్తింపుని పొందాడు.



మాజీముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిలతో...



మాజీముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావుతో...

# ఇంటి ముందే వై.యస్.



జె.కె.నివాసం 'పద్మాలయ' ముందు కొలువైన నిలువెత్తు వై.యస్. విగ్రహం

దివంగత మహానేత డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి కొలువులో ఆయన శాసనసభ్యుడు కాదు... మంత్రి కాదు... ఎలాంటి నామినేటెడ్ పదవులూ చేపట్టలేదు. కనీసం పార్టీ పదవి కూడా లేదు. కాని వై.యస్. పట్ల తన అభిమానమెలాంటిదో జె.కె.రెడ్డి మాటల్లో చెప్పలేదు. చేతల్లో చూపించాడు. రాష్ట్రమంతటా ప్రజలు వై.యస్. విగ్రహాలను రోడ్ల కూడళ్ళలో, రోడ్లమీద ప్రతిష్ఠించుకుంటే జె.కె.రెడ్డి మాత్రం తన ఇంటి ముందే వై.యస్. విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. జగన్ చేతులమీదుగా ఆ విగ్రహాన్ని ఆవిష్కరింపజేయించారు.

నెల్లూరు మాగుంట సుబ్బరామరెడ్డి బొమ్మ నుండి మాగుంట లే అవుట్ అండర్ బ్రిడ్జి వైపు వెళ్లే రోడ్డులో వున్న జెకె.రెడ్డి ఇంటిముందు ప్రతి ఒక్కరికీ వై.యస్. విగ్రహం జె.కె. అభిమానానికి నిలువెత్తు రూపంలా కనిపిస్తుంది.

వాస్తవంగా వై.యస్. సీఎం అయ్యేనాటికి జె.కె. రాజకీయాలకు దూరం కాసాగాడు. 2004ఎన్నికలలో జె.కె. ఏ నియోజకవర్గం నుండి కూడా సీటును ఆశించలేదు. ఒకవేళ నోరుతెరచి జె.కె. అడిగివుంటే వై.యస్. ఖచ్చితంగా కాదనేవాడు కాదు. ఎందుకంటే జె.కె. పట్ల వైయస్‌కు అంతటి సదభిప్రాయం వుండేది. వై.యస్.ను సీఎంగా చూడాలని జె.కె. కోరుకున్నాడేగాని ఆయన ద్వారా ఏ పదవులూ ఆశించలేదు. వై.యస్. సీఎంగా వున్నకాలంలో జె.కె. అటువంటి ప్రయత్నం కూడా చేయలేదు. 2006లో జిల్లాలో కాంగ్రెస్ నాయకులందరి బలవంతం మీద సహకార ఎన్నికలలో పోటీ చేయడానికి మొగ్గుచూపాడు తప్పితే, అది కూడా ఆయనకు ఇష్టం లేదు.

వై.యస్. దివంగతులయ్యాక ఆయన ద్వారా మంత్రిపదవులు, ఇతర పదవులు పొందిన నాయకులు సైతం తమ ఇళ్ళల్లో నుండే కాదు, తమ మనసుల్లో నుండి కూడా వై.యస్. ఫోటోను తొలగించారు. రాజకీయాలలో పదవీ వ్యామోహం మంచిని, మానవత్వాన్ని మరిపిస్తుందనేదానికి అది మచ్చుతునక. కాని నిఖార్సయిన అభిమానం వుంటే పదవులతో పనిలేదని తన ఇంటి ఎదుట వై.యస్. విగ్రహాన్ని ప్రతిష్ఠించి లోకానికి చాటిచెప్పాడు జె.కె.


శుభాకాంక్షలు

ప్రజల మధ్యనే కాదు
జనం గుండెల్లోనూ వుండే నేత
పోరాటాలు చేసిన ఉద్యమ నిర్మాత
జె.కె.రెడ్డి గారు
'లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు'
అందుకుంటున్న సందర్భంగా
హృదయపూర్వక శుభాకాంక్షలు.



పెనుబోలు రాజగోపాలరెడ్డి
నెల్లూరు.

# ఛార్జీల మోత.. ఆదాయానికి కోత!

## ఏప్రిల్ 1 నుంచి రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువలు భారీగా పెంపు



రాష్ట్ర ఖజానాను ఆదాయం వనరులు సంపూర్ణంగా తెచ్చి పెట్టే శాఖల్లో రిజిస్ట్రేషన్ శాఖ ప్రధానమైంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1వ తేదీ నుండి రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువలను దాదాపు 20 నుంచి 50శాతం వరకు భారీగా పెంచనున్నారు.

గత రెండేళ్ళుగా ప్రభుత్వం మార్కెట్ విలువలను పెంచలేదు. అధికారులు నగరంలోని అన్ని ప్రాంతాల్లో సర్వే నిర్వహించి ప్రస్తుతమున్న రిజిస్ట్రేషన్ చార్జీలను ఏరియాలను బట్టి రెండింతలు, మూడింతలుగా పెంచింది. ఈ మేరకు నగరంలోని 28వార్డులకు సంబంధించి పెంచిన ధరలను నెల్లూరు రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నోటీసు బోర్డులో ఉంచారు. దీంతో కొనుగోలు దారులు స్థలం ఇండ్లు కొనుగోలు చేసే ధరకన్నా స్టాంపు సుంకం ఎక్కువ సమర్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం 8వార్డు ఆనకట్టరోడ్డు, కామాక్షినగర్ 10వవార్డు కొండూరువీధి, పగడాల వారి వీధి, 20వవార్డు కోటమిట్ట ప్రాంతాల్లో చదరపు గజము విలువ 4000రూపాయలు ఉండగా 6000/-లుగా చేశారు. 13వవార్డు ఆచారివీధిలో చదరపు గజము రేటు 20,000/-లును 25000/-లుచేశారు. చిన్నబజారులో 25000లను 30వేలకు పెంచారు. తిప్పరాజువారివీధి 15వేలును 25వేలకు, రాయాజీవీధిలో 15వేలను 20వేలకు పెంచారు. పొగతోటలో 22వేల నుండి 25వేలకు పెంచారు. ఆర్ఆర్ వీధిలో 25వేల నుంచి 30వేలకు పెంచారు. బృందావనంలో 15వేల నుంచి 25వేలకు పెంచారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో బజారు ధరలకన్నా రిజిస్ట్రేషన్ ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు స్టాంపు డ్యూటీలు చెల్లించుకోలేక అవస్థలు పడాల్సిందే. ఇప్పటికీ రియల్ఎస్టేట్ భూం పడిపోయి రిజిస్ట్రేషన్లు కూడా చాలా వరకు తగ్గాయి. నూతన ధరలు అమలులోకి వస్తే స్టాంపు డ్యూటీలు చెల్లించలేక ఇంకా ఎక్కువగా రిజిస్ట్రేషన్లు స్తంభించే అవకాశం లేకపోలేదు. ప్రభుత్వం భూములు, స్థలాలను మార్కెట్ విలువలను పెంచడంపై మరోమారు ఆలోచించాల్సిన అవసరముంది.

# రాబోయే రోజులు మనవే!

## ● ఘనంగా వైయస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం



ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వైయస్ఆర్సిపి నేతలు

వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు 12వ తేదీ నెల్లూరు లోని ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులు మనవేనని, ఎవరెన్ని విధాలుగా మనల్ని ఇబ్బంది పెట్టినా, ప్రజాభిమానం ముందు అవి కొట్టుకుపోక తప్పదన్నారు. అలా తక్కువ కాలంలోనే మన పార్టీ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా ఆవిర్భవించబోతుంది. జాతీయ రాజకీయాలను సైతం శాసించే శక్తిగా ఎదగబోతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని రెండుసార్లు అధికారంలోకి తెచ్చిన ఘనత వై.యస్. దయితే, వైయస్ కుటుంబాన్ని అష్టకష్టాలు పెడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, తెలుగుదేశంలు రెండూ భూస్థాపితం కావడం ఖాయమన్నారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్సీ నాయకులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పి.అనిల్ కుమార్, డాక్టర్ బాలచెన్నయ్య, కె.బాలకొండయ్య, ఎం.ద్వారకానాథ్, కె.వి.రాఘవరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చింతంరెడ్డి జనార్ధన్‌రెడ్డి, జాఫర్ మెయినుద్దీన్, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ పార్కు స్థలానికీ ఎసరు



స్థానికులతో చర్చిస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

కాదేదీ కబ్జాలకనర్హం... అన్నట్లు కబ్జాదారులు మునిసిపల్ పార్కు స్థలంపై కూడా కన్నేశారు. దీన్ని గమనించిన స్థానికులు అడ్డుకున్నారు. వివరాల్లోకెళితే నెల్లూరులోని సరస్వతినగర్‌లో కార్పొరేషన్ వారికి చెందిన పార్కుస్థలంలో అక్రమనిర్మాణాలు జరుగుతుండడంతో దాన్ని స్థానికులు అడ్డుకుని ఆక్రమణలో వున్న పార్కు స్థలంతో కలిపి అభివృద్ధి చేపట్టాలంటూ ఆందోళన చేపట్టారు. వీరికి మద్దతుగా వైయస్ఆర్‌సిపి నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నిలిచాడు. దీంతో పార్కుస్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అందకు అధికారులు సైతం సహకరిస్తున్నారని స్థానికులు శ్రీధర్‌రెడ్డిని కోరారు. దీంతో శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ పార్కు స్థలంలో సగం మాత్రమే అభివృద్ధి పనులు చేసి మిగతా స్థలాన్ని కబ్జాదారులకు అప్పగించేలా నగరపాలక అధికారులు ఉన్నారంటూ ధ్వజమెత్తారు. అన్ని రాజకీయ పక్షాలతో కలిసి పార్కు స్థలం పరిరక్షణకు పోరాడుతామన్నారు. నగరంలోని పార్కులు, కార్పొరేషన్ రిజర్వుస్థలాలను కబ్జాదారుల కబంధహస్తాల్లో చిక్కుకున్నాయని, వాటి పరిరక్షణకు రాజకీయాలకు అతీతంగా స్థానికులు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.వి.రాఘవరెడ్డి, కాటి వెంకటేశ్వర్లు, కె.రామకృష్ణ విష్ణురెడ్డి, ఎం.వెంకటరమణయ్య, వై.రాజశేఖర్‌రెడ్డి, ఇ.వి. రమణారెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.




శ్రీ పుట్టంరెడ్డి రమణారెడ్డి గారు

జననం: 22.07.1918 మరణం: 06.03.2013

# ఉత్తరక్రియలు

మంచితనానికి మారుపేరుగా నిలచి

మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మా దైవం

**శ్రీ పుట్టంరెడ్డి రమణారెడ్డి గారు**

(మంటపంపల్లి, కడపజిల్లా)

తేది 06.03.2013, బుధవారం స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని

భగవంతుని ప్రార్థిస్తూ...

- కుటుంబసభ్యులు

:: ఉత్తరక్రియలు ::

తేది 16.03.13, శనివారం మ॥ 12 గం.లకు

చెన్నై, వడపళనిలోని విజయగార్డెన్స్‌లో గల

బిఎన్ఆర్ హాలు నందు జరుగును.

కావున తెలియజేయడమైనది.

PDF Compressor Free Version



# కోదండ రాముడు

(Iవ పేజీ తరువాయి)

తన చేజారిపోతుందేమోనన్నంత భయపడి 1989లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో నెల్లూరు టిక్కెట్ జె.కె.రెడ్డికి రాకుండా అడ్డు తగిలింది. కానీ, ఆపరిణామమే జె.కె.రెడ్డికి తన స్థాయిని, సత్తాని చూపించుకోవడానికి మంచి అవకాశాలుగా మారాయి.

"లాయర్" పత్రిక వ్యవస్థాపకులు తుంగా రాజగోపాలరెడ్డితో పాటు మరి కొంతమంది ఆప్తులు, శ్రేయోభిలాషులు, హితుల సలహా మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉదయసూర్యుడి గుర్తుతో పోటీ చేసి అఖండ మెజారిటీతో విజయం



సాధించి జిల్లా రాజకీయరంగంతో నవ తారలా మెరిసాడు ఈ కోదండరాముడు.

రాజకీయ నాయకులకు అతి సహజంగా వుండే లక్షణాలు జె.కె.రెడ్డికిలేవు. అబద్ధం చెప్పడు, అనవసరంగా ఎవరినీ తనచుట్టూ తిప్పుకోడు, కాని పనిని అవుతుందనే ప్రసక్తేలేదు, చూద్దాం చేస్తాం అనే అలవాటేలేదు. ఇవన్నీ రాజకీయాలలో పనికిరాని లక్షణాలు. తాను యంయల్ఏగా వున్నంత కాలం మంచికి మారుపేరుగా నీతి నిజాయితీలకు నిలువెత్తు సాక్ష్యంగా తన పదవీ కాలాన్ని కొనసాగించాడు.

జె.కె.రెడ్డి మనస్తత్వాన్ని బాగా తెలిసిన వ్యక్తిగా డా॥వై.యస్.రాజశేఖరరెడ్డి జె.కె. రెడ్డిని బాగా అభిమానించేవాడు. నెల్లూరుకు వస్తే జె.కె.ఇంటికి తప్పక వెళ్ళేవాడు. జె.కె.రెడ్డిని ఓ రాజకీయనాయకుడిగా కాకుండా ఒక మంచి స్నేహితుడిగా హితుడిగా భావించేవాడు.

మారుతున్న కాలంతో పాటు మారిన రాజకీయరంగానికి దూరంగా మనుమళ్ళు, మనుమరాళ్ళుతో సంతోషకరమైన జీవితాన్ని గడుపుతూ, నేడు వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీకి ఎక్కడ తన సేవలు అవసరమనిపిస్తే అక్కడ తనకు చేతనైన సాయం చేస్తూ మచ్చలేని వ్యక్తిగా ఇప్పుడు 'జీవిత సాఫల్య పురస్కారాన్ని' అందుకోబోతున్నాడు.



జె.కె. అమ్మానాన్నలు జక్కా రంగారెడ్డి, కామేశ్వరమ్మ

## పెద్ద కుటుంబాలతో... బంధుత్వ సంబంధాలు

జక్కా కుటుంబం అంటే తొలినుండీ జిల్లాలో పెద్దకుటుంబాలలో ఒకటి. దాతృత్వానికి పుట్టినిల్లయిన నెల్లూరులో ఎన్నో కుటుంబాలు తమ ఆస్థులను సైతం పేదవాళ్ళ కోసం అంకితమిచ్చిన సందర్భాలు ఎన్నో వున్నాయి. జిల్లాలో దొడ్ల, బెజవాడ, గునపాటి, రేబాల, ఆదాల వంటి చరిత్ర కలిగిన కుటుంబాలతో జక్కావారికి బంధుత్వ సంబంధాలున్నాయి. దాదాపుగా జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి జక్కా కుటుంబానికి అభిమానులున్నారంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా 1987 నుండి జె.కె.రెడ్డి కుటుంబమంటే ఒక్క బ్రాండ్ మార్క్‌గా జిల్లాలో ఖ్యాతిగడించింది.

1991లో రాజకీయాలలోకి ప్రవేశించిన మాగుంట సుబ్బరామరెడ్డికి జె.కె.రెడ్డి అంటే ఎనలేని అభిమానం వుండేది. అన్నా అంటూ జె.కె.ని సంబోధిస్తూ ఆయన సలహాలను తీసుకుంటూ రాజకీయ పావులు కదపడంలో మాగుంట సుబ్బరామరెడ్డి ఆసక్తి కనపరచేవాడు. ప్రతి విషయానికి జె.కె.రెడ్డిని సంప్రదించడం సుబ్బరామరెడ్డికి అలవాటుగా మారిందంటే వారిద్దరి బంధం ఎంత గట్టిదో మనం వూహించుకోవచ్చు.

# తుంగా కుటుంబంతో ఆత్మీయబంధం

## "లాయర్"తో ఎనలేని అనుబంధం



'లాయర్' 3వ పుట్టినరోజు వేడుకలో తుంగా రాజగోపాలరెడ్డితో జె.కె.

లాయర్ పత్రిక వ్యవస్థాపకులు తుంగా రాజగోపాలరెడ్డితో జె.కె.రెడ్డిది సుదీర్ఘ కుటుంబ అనుబంధం. జక్కా కుటుంబానికి తుంగా కుటుంబంతో వున్న తాతలనాటి బంధుత్వం రాజగోపాలరెడ్డి జె.కె.రెడ్డిల ఆత్మీయబంధంగా మారింది. 1981లో "లాయర్" పత్రికను ప్రారంభించడానికి మూలస్తంభాలుగా నిలచిన కొంత మందిలో జె.కె.రెడ్డి అతికీలక వ్యక్తి. ఆనాటి నుండి ఈనాటి వరకూ 'లాయర్' జరుపుకునే అన్ని వేడుకలలోనూ శాశ్వత ఆహ్వానితుడిగా జె.కె.రెడ్డి వుండాల్సిందే. పత్రిక వ్యవస్థాపకులు తుంగా రాజగోపాలరెడ్డి కాలధర్మం చెందిన అనంతరం ఆయన స్మారకంగా చేసిన అన్నీ తుంగా పండుగలకు అధ్యక్షత వహించింది జె.కె.రెడ్డే.

రాజగోపాలరెడ్డి పేర ఏర్పాటుచేసిన తుంగా అవార్డును సైతం జె.కె.రెడ్డి అందుకున్నారు. రాజకీయాలలో చేరిన తొలిరోజుల్లో రాజగోపాలరెడ్డి జె.కె.రెడ్డికి ముఖ్య సలహాదారుడిగా వుండేవాడు. రాజకీయ సేవరంగాలకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా "రాజన్న"ను సంప్రదించడం జె.కె.రెడ్డికి ఆనవాయితీ. అటు తుంగా కుటుంబంతోను ఇటు 'లాయర్' పత్రికతోనూ జె.కె.రెడ్డిది గట్టి అనుబంధం.



'లాయర్' 25వ పుట్టినరోజు వేడుకలో నాటి ముఖ్యమంత్రి, మహానేత డా॥ వై.యస్.రాజశేఖరరెడ్డి, ప్రస్తుత 'లాయర్' సంగ్రాహకుడు ప్రభుతో జె.కె.




## శుభాకాంక్షలు

పలకరింపులో మృదుత్వం
చేతల్లో దాతృత్వం
మనసంతా మానవత్వం
అదే మా **జె.కె.రెడ్డి** విశిష్ట వ్యక్తిత్వం.
చంద్రునికో నూలుపోగులా
తన అత్యున్నత సేవాగుణానికి
'లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు'
అందుకుంటున్న ఆనంద సమయంలో
హార్ధిక శుభాకాంక్షలు.



**కలికి రామమోహన్‌రెడ్డి**
నెల్లూరు

# అభిమానానికి కుబేరుడు... స్నేహానికి కుచేలుడు!



ప్రత్యర్థులు సైతం ప్రశంసించే క్యారెక్టర్ జె.కె.రెడ్డిది. ఆయనకు రాజకీయాలలో ప్రత్యర్థులుంటారేమోగాని నిజజీవితంలో అజాతశత్రువు ఆయన. రాజకీయరంగంలో ప్రతిఒక్కరూ ఆయన వ్యక్తిత్వాన్ని అభినందిస్తారు. అభిమానిస్తారు. తాను అనుకున్నది సూటిగా చెప్పడం, తాను అనుకున్నది చేసి చూపడం ఆయన నైజం.

రాష్ట్ర రాజకీయాలలో మహామహులతో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఉత్తరప్రదేశ్ మాజీగవర్నర్, రాష్ట్ర మాజీముఖ్యమంత్రి స్వర్గీయ బెజవాడ గోపాలరెడ్డికి జె.కె. రాజకీయ శిష్యుడు. తన రాజకీయ ప్రస్థానంలో బెగోరె బాటనే అనుసరించాడు జె.కె.



మాజీముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్ మాజీగవర్నర్ డా॥ బెజవాడ గోపాలరెడ్డితో...

స్వర్గీయ కోట్ల విజయభాస్కర్‌రెడ్డికి జె.కె. అంటే ఎంతో అభిమానం. కోట్ల ముఖ్యమంత్రిగా వున్నప్పుడే జె.కె.కు పీసీసీ కమిటీలో సభ్యుడిగా స్థానం కల్పించడం జరిగింది. మాజీముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డితోనూ జె.కె.కు తొలుత సన్నిహిత సంబంధాలుండేవి. కాలక్రమంలో నేదురుమల్లి రాజకీయ విధానాలు నచ్చక జె.కె. ఆయనకు దూరంగా జరిగారు. దివంగత మహానేత డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి అయితే జె.కె.కు ఎంతో విలువ ఇచ్చారు. వై.యస్. రెండోసారి పీసీసీ అధ్యక్షుడయ్యాక నెల్లూరుకు తొలిసారిగా వచ్చినప్పుడు జె.కె. ఇంటికి ప్రత్యేకంగా వచ్చి అల్పాహారవిందు స్వీకరించారు. వై.యస్. నాయకత్వంలోనే 1999 అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆరోజు కోవూరు అసెంబ్లీ టిక్కెట్ కోసం ఎందరో నాయకులు పోటీపడ్డా వై.యస్. మాత్రం ఆ సీటును జె.కె.కే కేటాయించారు. మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డిలు ముఖ్యమంత్రులుగా వున్నప్పుడు జె.కె. శాసనసభ్యుడిగా పని చేసారు. ఎమ్మెల్యేగా తన ఐదేళ్ల పదవీ కాలంలో ఆయన రాష్ట్రస్థాయిలో ఎంతో మంది మిత్రులను సంపాదించుకున్నారు. ఆయన ఎమ్మెల్యేగా వున్నప్పుడు మంత్రులు, స్పీకర్ వంటి నేతలు ఎవరు నెల్లూరొచ్చినా జె.కె.ను కలవకుండా వెళ్ళే వాళ్ళు కాదు.

జిల్లాలో అన్ని రాజకీయపార్టీలలోనూ ఆయనకు మిత్రులున్నారు. స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డికి జె.కె. అంటే ఎంతో సదభిప్రాయం. ఎన్నో కీలక విషయాలలో మాగుంట సుబ్బరామన్నకు జె.కె. కొండంత అండగా నిలిచారు. 1998లో వై.యస్. పీసీసీ అధ్యక్షుడై బాధ్యతలు చేపట్టాక జిల్లా నుండి జె.కె.ను ప్రత్యేక ఆహ్వానితుడిగా పీసీసీ కమిటీలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా 1998 ఆగష్టు 3వ తేదీ నెల్లూరు పురమందిరంలో నిర్వహించిన జె.కె. అభినందన సభకు అభిమానులు పోటెత్తివచ్చారు. ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి వంటి కాంగ్రెస్ సీనియర్ నేతలెందరో ఆ సభకు వచ్చి జె.కె సేవలను కొనియాడారు. కాంగ్రెస్‌లోనే కాదు తెలుగుదేశం, బీజేపీ, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ... ఏ పార్టీవారైనా సరే జె.కె. అంటే తమకు స్నేహితుడంటారే గాని శత్రువు అని చెప్పరు. దటీజ్ జె.కె.!




ప్రియనేస్తం మాగుంట సుబ్బరామన్నతో జె.కె.



నేటి కేంద్ర ఆర్థికమంత్రి పి.చిదంబరంతో...


శుభాకాంక్షలు

సేవాగుణ సంపన్నుడు
నిష్కళంక రాజకీయవేత్త
శ్రీ జె.కె.రెడ్డి గారు
'లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు'
అందుకుంటున్న ఆనంద సమయంలో
హార్ధిక శుభాకాంక్షలు.




కె. నరసారెడ్డి
చైర్మెన్, కెన్సస్ గ్రూప్
చెన్నై.



PDF Compressor Free Version






## బడ్జెట్ బాగుంది

భారత ఆర్థికమంత్రి గౌరవనీయులైన చిదంబరం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలాబాగుంది. అన్నివర్గాల వారికి సముచిత స్థానం లభించింది. ఈనాటి భారతదేశంలోవున్న వనరులను బట్టి ఇంతకన్నా మెరుగైన బడ్జెట్ సమర్పించడం ఏ పార్టీకైనా, ఏ ప్రభుత్వానికైనా వీలుకాదు. కాని ఈనాటి నిత్యావసరాల ధరలను దృష్టిలో పెట్టుకొని టాక్స్ లిమిట్ ప్రతి ఒక్కరికి 2లక్షల నుండి 3లక్షలుచేసి ఉంటే బాగుండేది.

వొమ్మిన సుబ్రహ్మణ్యం,
నెల్లూరు.

## ఏ ముఖం పెట్టుకొని వస్తాడు

ఆంధ్రప్రదేశ్‌ను అలజడిప్రదేశ్‌గా మార్చారు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, ఆమె పుత్రరత్నం రాహుల్‌గాంధీ. జగన్ ఓదార్పు యాత్ర అదేదో పెద్ద దేశద్రోహచర్య అయినట్లు దాన్ని మొండిగా అడ్డుకోవడం, ఒక ప్రాంతం పోయినా పర్వాలేదు జగన్ ఆగడాలను సహించేది లేదు అని రాహుల్ గాంధీ(ఓదార్పుయాత్రలు ఆగడాలు, రాహుల్‌దృష్టిలో) అన్నారు. వీటివల్ల ఆంధ్రప్రదేశ్ అతలాకుతలమైంది. విద్యార్థుల ఆత్మహత్యలు, క్రాప్ హాలిడే, సర్వజనులసమ్మెలు... వీటితో రాష్ట్రపాలన స్థంభించిపోతే సోనియాగానీ, రాహుల్ గానీ, రిమోట్ ప్రధాని మన్మోహన్ గానీ రాష్ట్రానికి వచ్చి పరామర్శించిన పాపాన పోలేదు. తాను ప్రధాని కావాలని పగటికలలు కంటున్న రాహుల్ రాష్ట్రానికి పర్యటన నిమిత్తం ఏ ముఖం పెట్టుకుని వస్తాడో?

కురుగూరు రంగనాథం,
నెల్లూరు.

## అమెరికాలా వ్యవహరించాలి

అమెరికాలో వరల్డ్‌ట్రేడ్‌సెంటర్ భవనాలు కూలి 3వేల మంది మరణించిన తర్వాత అక్కడ ఎలాంటి ఉగ్రవాద చర్యకు ఆస్కారమివ్వలేదు. ముష్కరులు ఎలాంటి దాడిచేయలేని పరిస్థితి ఆ దేశం కల్పించింది. పాకిస్థాన్ భక్తులైన మంత్రులు మన కేబినెట్‌లో వున్నారు. ఇలాంటి వారివల్లే ఉగ్రవాదులపై కఠిన చర్యలు చేపట్టలేకపోతున్నారు. అమెరికాలాగా మనం కూడా కఠిన పంథాను అనుసరించాలి.

వాస్తు రామచంద్ర,
నెల్లూరు.


## 'ప్రభా'తం

దేశమంతటా ముందస్తు ఎన్నికల కూతలు వినిపిస్తున్నాయి. ప్రధానపార్టీలు దాదాపు ప్రధాని అభ్యర్థులను ప్రకటించాయి. కాంగ్రెస్‌లో ప్రధాని అభ్యర్థి ఎవరన్న దానిపై సందిగ్ధత లేదు. అక్కడంతా స్పష్టమే. మన్మోహన్‌సింగ్‌ను పదేళ్లపాటు ప్రధాని పదవిలో కొనసాగించడం సోనియా కుటుంబం ఇచ్చిన వరమే. ఇక ఎక్కువకాలం ఇతరులను ప్రధానిపదవిలో కూర్చోబెడితే ఇందిర కుటుంబ భక్తులకు అది అలవాటై పోతుంది. ఎవరు ప్రధాని అయితే ఏముందిలే అనే భావం బలపడుతుంది. అప్పుడు ఇందిరమ్మ కుటుంబాన్నే మరచిపోయే ప్రమాదం ముంచుకొస్తుంది. అలాంటి ప్రమాదం రాకముందే అర్జంట్‌గా రాహుల్‌ను ప్రధానిని చేసి కాంగ్రెస్‌లో కొనసాగుతున్న కుటుంబ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి. కాబట్టి కాంగ్రెస్‌లో ప్రధాని అభ్యర్థిపై ఇప్పటికే స్పష్టత వచ్చింది.

బీజేపీ రేపు ఎన్నికల అవసరానికి ప్రధాని అభ్యర్థిగా నరేంద్ర మోడీ పేరును వాడుకోబోతుంది. ఎన్నికల తర్వాత వచ్చే ఫలితాలనుబట్టి ప్రధానిగా నరేంద్ర మోడీని వుంచాలా లేక వేరొకరిని తేవాలా అనే విషయం తెరమీదకొస్తుంది.

ఎప్పుడెన్నికలు జరిగినా పూర్తి మెజార్టీ అంటూ ఏ పార్టీకీ రాదు. అటు యూపీఏ... ఇటు ఎన్డీఏ.. ఈ రెండు కూటములలో కూడా దేనికీ పూర్తి మెజార్టీ వచ్చే వాతావరణం కనిపించడం లేదు. కాబట్టి ఆ రెండు కూటములకు అధికారాన్ని అప్పగించడం కంటే ఆ ప్రధాని పదవేదో మనమే తీసుకుంటే పోలా అనే దూల ప్రాంతీయపార్టీల నాయకులలో మొదలైంది. వాళ్లు తమ మనసుల్లోనే వున్న కోరికతోనే మూడో ఫ్రంట్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు.

### మూడో కూటమికి ముందెవరు?



ఎప్పుడు ఎన్నికలు జరిగినా అటు ఎన్డీఏకు గాని ఇటు యూపీఏకు గాని ఏ కూటమికీ పూర్తి మెజార్టీ వచ్చే అవకాశాలు లేని పరిస్థితుల్లో మూడోకూటమి నిర్మాణానికి ప్రయత్నాలు ఊపందుకుంటున్నాయి. వామపక్షాల నేతృత్వంలో కొన్ని ప్రాంతీయపార్టీల కలయికతో ఈ కూటమి ఏర్పడబోతుంది.

2004ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌తో జతకట్టి కేంద్రంలో యూపీఏ ప్రభుత్వానికి మద్దతునిచ్చిన వామపక్ష పార్టీలు ఇప్పుడు మూడోఫ్రంట్ నిర్మాణానికి పునాదిగా మారడానికి సిద్ధంగా వున్నాయి. బీజేపీతో ఆ పార్టీలు జత కట్టవు. కాంగ్రెస్‌తో తిరిగి కలిసే అవకాశాలు లేవు. మూడో ప్రత్యామ్నాయ కూటమి అర్జంట్‌గా వాళ్లకే అవసరం. ఇక మూడోఫ్రంట్‌కు వామపక్షాలతో చేతులు కలిపే పార్టీలు ఎన్ని అన్నదే ప్రశ్న? కొడుకును యూపీ ముఖ్యమంత్రిని చేసిన సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయంసింగ్ యాదవ్ ప్రధానిపదవి మీద బలంగానే కన్నేసి వున్నాడు. ప్రస్తుతం ఆయన యూపీఏలో భాగస్వామి. కాని రేపు ఎన్నికలలో అదే భాగస్వామ్య బంధం కొనసాగుతుందనే నమ్మకం లేదు. అయోధ్యను పక్కనపెట్టి, ముస్లింల పట్ల తన విధానాన్ని మార్చుకుంటే బీజేపీతో సైతం కలిసి పనిచేయడానికి సిద్ధమేనంటూ ఆయన లోక్‌సభలో ప్రకటించి సంచలనం రేపారు. ములాయం రాజకీయ చరిత్రలో బీజేపీ గురించి చాలా పాజిటివ్‌గా మాట్లాడింది ఇదే కావడం గమనార్హం. దీనివెనుక రాజకీయ కారణాలు లేకపోలేదు. రేపు ఎన్నికలలో యూపీఏ, ఎన్డీఏలకు పూర్తి మెజార్టీ రాకపోవచ్చు. అంతమాత్రాన థర్డ్‌ఫ్రంట్‌కీ పూర్తి మెజార్టీ రాదు. యూపీఏ లేదా ఎన్డీఏ పక్షాల మద్దతుతోనే మూడో కూటమి అధికారంలోకి రావాలి. ఒకవేళ బీజేపీయే మూడో కూటమికి మద్దతునివ్వడానికి ముందుకొస్తే ప్రధాని రేస్‌లో తనను తాను బలంగా నిలదొక్కుకోవడం కోసమే ములాయం ముందుచూపుతో బీజేపీ గురించి సానుకూలంగా మాట్లాడాడు.

గతంలో బీజేపీతో విభేదించి ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ ఎన్డీఏ కూటమి నుండి బయటకు రావడం జరిగింది. ఆయన ప్రధాని రేస్‌లో లేడుగాని మూడో కూటమిలో చేరడానికి మాత్రం అవకాశాలున్నాయి. తొలుత ఎన్డీఏతో, ఆ తర్వాత యూపీఏతో జతకట్టి ప్రస్తుతం ఏ కూటమిలోనూ లేని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి తృతీయఫ్రంట్ నేతలు గాలం వేసే అవకాశాలున్నాయి. కాని ఒకే ఒరలో రెండుకత్తులు ఇమడవన్నట్లు, వామపక్షాలు వున్న కూటమిలోకి ఆమె రాకపోవచ్చు. తమిళనాడులో చూస్తే డిఎంకె ఇప్పటికీ యూపీఏలో కొనసాగుతుండగా, అన్నాడిఎంకె తటస్థంగా వుంది. జయలలిత ప్రస్తుతానికి తమిళనాడును వదిలి పోవాలనుకోవడం లేదు. కాబట్టి తృతీయఫ్రంట్ వైపుకు మొగ్గు చూపకపోవచ్చు. ఆమె చేరితే ఎన్డీఏతో చేరుతుంది తప్పితే మరో కూటమిలో చేరకపోవచ్చు. ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగుదేశం, తాజాగా వైయస్సార్సీ... రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలున్నాయి. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశంకు పెద్దగా సీట్లు రావనే విషయం ఢిల్లీ దాకా పాకిపోయింది. అందుకనే తృతీయఫ్రంట్ పెట్టాలనుకుంటున్న నేతలు కూడా చంద్రబాబుతో మాట్లాడడం లేదు. అత్యధిక స్థానాలు సంపాదించుకుంటుందనే అంచనా వున్న వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కోసమే ప్రయత్నిస్తున్నారు. బీహార్‌లో లాలూప్రసాద్‌యాదవ్ ప్రస్తుతం యూపీఏ కూటమిలో వున్నాడు. రేపు తృతీయ ఫ్రంట్‌లోకి వచ్చినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు. ఇంకా నేషనల్ కాన్ఫరెన్స్, హర్యానా లోక్‌దళ్, అస్సాం గణపరిషత్, జెఎంఎం, దళ్(ఎస్) వంటి ఎన్ని చిన్నాచితక పార్టీలకు తృతీయ ఫ్రంట్ వేదిక కానుంది.

బీజేపీ, కాంగ్రెస్‌లను అధికారంలోకి రానీయకూడదనే లక్ష్యంతో తృతీయఫ్రంట్ నిర్మాణానికి కొందరు నేతలు చకచక పావులు కదుపుతున్నారు. ప్రాంతీయపార్టీల నేతలను ఒకేతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలలోపు మూడో కూటమి ఏర్పడితే వచ్చే లోక్‌సభ ఎన్నికలలో వచ్చేది హంగ్ ఫలితాలే!

## 'అంతర్'జాతీయం

- ఢిల్లీలో కామాంధుల కిరాతకానికి బలైన 'నిర్భయ'ను అమెరికా ప్రభుత్వం 'అంతర్జాతీయ సాహస మహిళ' అవార్డ్‌తో సత్కరించింది. నిర్భయ బంధువులెవరూ ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. భారత రాయబారి నిరుపమరావుతో పాటు మరికొందరు భారతీయ అధికారులు పాల్గొన్నారు.
- పాక్ ప్రధాని రజాపర్వేజ్ అష్రాఫ్ 9వ తేదీ ఆజ్మీర్ దర్గాను సందర్శించి ప్రార్థనలు నిర్వహించారు. అయితే భారత సరిహద్దుల వద్ద పాకిస్థాన్ సైనికులు ఇద్దరు భారత సైనికులను చంపి ఒకరితలను తెగనరికిన సంఘటనకు నిరసనగా దర్గా దివాన్ జైనుల్ అబెదీన్ అలీఖాన్ పాక్ ప్రధాని రాకను బహిష్కరించి తన దేశ భక్తిని చాటుకున్నారు. దర్గా దివాన్ చర్యను బీజేపీ స్వాగతించింది.
- వెనిజుల అధ్యక్షుడు హ్యూగో చావెజ్ మృతిచెందిన నేపథ్యంలో ఉపాధ్యక్షుడు నికోలస్ మదురో తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.
- కెన్యా దేశ అధ్యక్షుడుగా ఉహూరుకెన్యాట్ట ఎన్నికయ్యారు.
- దేశాన్ని ప్రేమించడమే తన దృష్టిలో లౌకికవాదమని గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. అమెరికాలోని బీజేపీ ప్రవాసమిత్రులు ఆదివారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరింగ్ ద్వారా మోడీ ప్రసంగిస్తూ తనకు మతాలు, సిద్ధాంతాల కంటే దేశమే ముఖ్యమని చెప్పారు.
- దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ గ్యాంగ్‌రేప్ ప్రధాన నిందితుడు రాంసింగ్(35) సోమవారం తెల్లవారుజామున తీహార్‌జైలులో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సీలింగ్‌కు వేలాడుతున్న ఇనుపకొక్కానికి రాంసింగ్ తన దుస్తులతో ఉరివేసుకున్నట్లు జైలు అధికారులు వెల్లడించారు.
- కర్ణాటక మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. అధికార బీజేపీ పరువు పోగొట్టుకుంది. కాంగ్రెస్ 1960వార్డుల్లో గెలవగా బీజేపీ, జేడీఎస్‌లు చెరో 906వార్డులను గెలుచుకున్నాయి.
- పాత్రికేయులకు కనీస అర్హత అన్నది లేకపోవడం వల్ల వార్తల సేకరణ, వాటి నాణ్యతపై ఆ ప్రభావం పడుతుందని భారత ప్రెస్ కౌన్సిల్ ఛైర్మన్ జస్టిస్ మార్కండేయ కట్జూ పేర్కొన్నారు. పాత్రికేయుడిగా చేరేందుకు ఉండాల్సిన అర్హతపై అధ్యయనం చేసి సిఫార్సు చేసేందుకు ఆయన ఓ కమిటీని నియమించారు.
- ఆస్ట్రేలియా క్రికెట్ ఆటగాళ్లు వాట్సన్, మిచెల్ జాన్సన్, ఖాజాలపై ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు వేటువేసింది. షేన్‌వాట్సన్, కెప్టెన్ మైకేల్‌క్లార్క్‌ల మధ్య విభేదాల వల్లే వీరిపై బహిష్కరణ వేటు వేసారని ఆస్ట్రేలియా మీడియా పేర్కొంది.

## వార్త వ్యాఖ్య

వార్త :- గుజరాత్ అభివృద్ధి ఎన్నటికీ దేశ నమూనా కాదు. – సీపీఎం ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కారత్.
వ్యాఖ్య :- *మరి పశ్చిమబెంగాల్‌ను నమూనాగా తీసుకోమంటారా?*

వార్త :- మోడీ ప్రధాని కాకుండా అడ్డుకుంటా. – లాలూ.
వ్యాఖ్య :- *ముందు బీహార్‌లో మీ గతేంటో చూడండి.*

వార్త :- అసెంబ్లీ నెలరోజులైనా జరపాలి. – సీపీఎం రాష్ట్ర కార్యదర్శి రాఘవులు.
వ్యాఖ్య :- *రోజులు పెంచితే ఖర్చు పెరగడం తప్పితే ఇంకేమన్నా ఉపయోగముందా?*

వార్త :- పేదలకోసం కాంగ్రెస్ ఏం చేసింది. – చంద్రబాబు.
వ్యాఖ్య :- *ఎవరు మాత్రం చేసిందేముంది.*

వార్త :- అవినీతిని ప్రజలే రూపుమాపాలి. – సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్.
వ్యాఖ్య :- *ప్రజలు కూడా అలవాటు పడిపోయారుగా...!*

వార్త :- సరైన సమయంలో సరైన నిర్ణయం. – తెలంగాణపై కేంద్ర హోంమంత్రి షిండే.
వ్యాఖ్య :- *ఆ సరైన సమయం ఈ శతాబ్దంలో వస్తుందా?*

వార్త :- బాబు రంగు బయటపడుతుంది. – అవిశ్వాసంపై చర్చలో కేసీఆర్.
వ్యాఖ్య :- *ఏదీ... జుట్టు రంగా?*

వార్త :- 20ఏళ్ల సమాచారం సిద్ధం చేయండి. – అన్ని శాఖలకు సీఎం కిరణ్ ఆదేశం.
వ్యాఖ్య :- *అలాగే తీసుకున్న లంచాల సమాచారాన్ని కూడా సిద్ధం చేయమనండి!*

వార్త :- 150ఏళ్లు జీవించొచ్చు. – అందుబాటులోకి రానున్న కొత్త ఔషధం.
వ్యాఖ్య :- *50ఏళ్లకే జీవితాల మీద విరక్తి పుడుతుంటే 150ఏళ్లా?*

వార్త :- పిచ్చోళ్ళపార్టీ వైకాపా. – సోమిరెడ్డి.
వ్యాఖ్య :- *ఎవరు పిచ్చోళ్లో తెలియాలంటే ఎన్నికల దాకా ఆగాల్సిందే!*

వార్త :- ఉగ్రవాదానికి పర్యాటకమే సమాధానం. – కేంద్రమంత్రి చిరంజీవి.
వ్యాఖ్య :- *అప్పుడు ఉగ్రవాదులు పర్యాటకులు మాదిరిగా వస్తారేమో?*

PDF Compressor Free Version



# 'ఇన్'ఛార్జ్‌లకే ఛాన్స్





**జిల్లాలో కొన్ని నియోజకవర్గాలకు ఇప్పటికే సమన్వయకర్తలను నియమించగా, మిగిలిన నియోజకవర్గాలకు త్వరలో ప్రకటించనున్నారు.**

జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ తరపున అసెంబ్లీ నియోజకవర్గాలకు దాదాపు అభ్యర్థులు ఖరారయ్యారనే చెప్పుకోవచ్చు. జిల్లాలో నెల్లూరు లోక్‌సభతో పాటు కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు కన్వీనర్లను నియమించడంతో పరోక్షంగా రేపటి ఎన్నికలలో టిక్కెట్లు కూడా వారికేనన్న సంకేతాలను అందిస్తున్నాయి.

నెల్లూరు లోక్‌సభ కన్వీనర్‌గా మేకపాటి రాజమోహన్‌రెడ్డి అనేది ఎప్పుడో ఖాయమైపోయిన అంశం. ఈ సీటు మీద ఇంకే నాయకుడు కూడా ఆశలు పెట్టుకుని లేడు. అసెంబ్లీల వారీగా చూస్తే ఉదయగిరికి మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని ఎలాగూ పెట్టాల్సిందే. ఈ నియోజకవర్గం నుండి వరుసగా మూడుసార్లు గెలిచారాయన. రేపటి ఎన్నికలలోనూ ఉదయగిరి సీటు ఆయనదే. కోవూరుకు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డే కన్వీనర్. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఆయనకు ప్రాధాన్యత ఇవ్వక తప్పదు. ఈ సీటు కోసం ఇంకే నాయకుడు కూడా పోటీ పడింది లేదు. సర్వేపల్లికి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నియమించారు. నెల్లూరు నగరంకు పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను, నెల్లూరురూరల్‌కు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావలికి రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిలను కన్వీనర్‌లుగా నియమించే అవకాశం వుంది. నెల్లూరునగరం, రూరల్‌లలో సీట్లకోసం మేకపాటి అనుచరులుగా చెప్పుకుంటున్న మరికొందరు నాయకులు ప్రయత్నిస్తున్నారు. కాని వాళ్ళకు మొండి చేయే మిగులుతుందేమో చూడాలి. మొదట్నుండి నెల్లూరు నగరాన్ని అనిల్‌కుమార్, రూరల్‌ను కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కనిపెట్టుకుని పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్నారు.

ఇటీవల కావలి విషయంలో రామిరెడ్డి ప్రతాప్‌కు సైతం సందేహమేనని ప్రచారమొచ్చింది. కొత్తకొత్త పేర్లను తెరమీదకు తెచ్చారు. కాని గత ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీగా ఖర్చుపెట్టుకుని, ముఖాముఖీ పోటీ ఇచ్చి ఓడిపోయిన ప్రతాప్‌కే కావలి బాధ్యతలు అప్పగించడం సముచితమని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. ఇక జగన్ ఇమేజే కాదు సొంత ఇమేజ్‌తోనూ బలంగా తయారైన కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సర్వేపల్లి విషయంలో తిరుగులేకుండా పోయింది.

ఇవన్నీ ఒకెత్తయితే ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాలకు కన్వీనర్ల నియామకం మాత్రం కొంత గందరగోళంలో పడేస్తుంది. వెంకటగిరికి, ఆత్మకూరుకు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, మేకపాటి గౌతంరెడ్డిలను కన్వీనర్లుగా నియమించడం జరిగింది. రెండు నియోజకవర్గాలకు వీళ్ళిద్దరూ కన్వీనర్లు. దీనివల్ల కార్యకర్తల్లో అయోమయం ఏర్పడుతుంది. అంతేకాదు రెండు నియోజకవర్గాలలోనూ ఇరువురు నాయకులూ వర్గాలు ఏర్పాటుచేసుకునే అవకాశాలున్నాయి. వెంకటగిరికి తనతో పాటు గౌతంరెడ్డిని కన్వీనర్‌గా నియమించడం పట్ల కొమ్మి అసంతృప్తి వ్యక్తం చేసాడు. తనకు ఆత్మకూరు లేదా వెంకటగిరిలో ఒక నియోజకవర్గ బాధ్యతలను పూర్తిగా అప్పగించమని పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నాడు. వాస్తవంగా ఆత్మకూరులో గట్టి వర్గం, సొంత బలం వున్నప్పటికీ మేకపాటి సోదరుల పోరు వల్ల ఆయన వెంకటగిరికి పోయాడు. అక్కడా మేకపాటి పుల్లలు పెట్టే వ్యవహారం కొమ్మికి నచ్చడం లేదు.

ఇక రిజర్వుడ్ నియోజకవర్గమైన గూడూరులో ఇద్దరు నాయకులకు కన్వీనర్ బాధ్యతలు అప్పగించారు. డాక్టర్ బాల చెన్నయ్య, పాశం సునీలకుమార్‌లను గూడూరు కన్వీనర్లుగా నియమించడం జరిగింది. అలాగే సూళ్లూరుపేటకు నెలవల సుబ్రహ్మణ్యంతో పాటు సంజీవయ్యలను కన్వీనర్లుగా నియమించనున్నట్లు సమాచారం. వీళ్ళలోనే ఎవరో ఒకరికి సీట్లు దక్కనున్నాయి.

వైకాపా తరపున జిల్లాలో దాదాపు అభ్యర్థులు ఖరారైనట్లే! సమన్వయకర్తల ఎంపికలో పూర్తిగా జగన్ హస్తమే ఉన్నట్లు ప్రకటించిన నాయకులని బట్టి తెలుస్తుంది. ఆయనమీద ఎవరి ఒత్తిడీ పనిచేయడం లేదని, ఎవ్వరూ ఆయన్ను ప్రభావితం చేయలేరని దీనిద్వారా అర్థం చేసుకోవచ్చు.

టిక్కెట్లమీద ఆశతో ఆ పార్టీలో చేరాలనుకుంటున్న వారికి ఇక్కడితో ఫుల్‌స్టాప్ పెట్టినట్లవుతుంది.

## మనసంతా నెల్లూరే...!

### మనిషక్కడ.. మనసిక్కడ..!

*అనం వివేకానందరెడ్డి... 63ఏళ్ల నవయువకుడు. పెన్నా నీళ్లు తాగకుండా, నెల్లూరు గాలి పీల్చకుండా, ఏ.సి. సెంటర్‌లో కూర్చుని బోండాలు, బజ్జీలు తినకుండా, అర్చన థియేటర్‌లో సెకండ్‌షోకు పోకుండా, అన్నింటిని మించి నెల్లూరు నగరంలో తిరుగుతూ నెల్లూరు జనాలను కలవకుండా దాదాపు 4నెలలు గడిపాడంటే... అతని జీవితంలోనే ఇదొక రికార్డు.*



ఇలాంటిరోజు వస్తుందని ఆయన వూహించి వుండడు. ఇలాంటి రోజులను ఆయన కోరుకుని కూడా వుండడు. నిరంతరాయంగా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నా కూడా వారంలో ఒకట్రెండు రోజులు నెల్లూరు వచ్చి పోనిదే ఆయన మనసు ప్రశాంతంగా వుండేది కాదు. అలాంటి మనిషి నాలుగు నెలలుగా నెల్లూరుకు దూరంగా వుంటున్నాడు. ఆయనకిష్టమైన పండుగలన్నీ ఒకదాని వెంట ఒకటి వెళుతున్నాయి. నెల్లూరులో ఆయన లేకుంటే ఆ పండుగలలో సందడి వుండడం లేదు.

ఈమధ్య నెల్లూరు ఏఆర్‌సి మైదానంలో జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలను నిర్వహిస్తే వివేకా అక్కడలేని లోటు చాలా స్పష్టంగా కనిపించింది. ఒక ఉన్నతాధికారే ఆ విధంగా వ్యాఖ్యానించడం గమనార్హం.

అనారోగ్యానికి గురై తొలుత నడవడం కూడా కష్టంగా వున్న వివేకా చాలా తొందరగా కోలుకున్నారు. ప్రస్తుతం ఒంటి కర్ర సాయంతో ఆయన నడవగలుగుతున్నాడు. 85కిలోల బరువును మోయగలస్థితిలో ఆయన కర్ర లేకుండా నడవాలి. ఆయన ఖాళీగా వుండడంతో చేతికి, నోటికి గ్యాప్ లేకుండా పని చెప్పాడేమో ఒక్కసారిగా 90కిలోలకు పెరిగాడు. మొన్నటి దాకా పెరగడానికి ప్రయత్నించి, ఇప్పుడు తగ్గడానికి ఆపసోపాలు పడుతున్నాడు. నెల్లూరు నుండి ఏ స్థితిలో హైదరాబాద్‌కు వెళ్లాడో అదే స్థితిలో హాయిగా నడుచుకుంటూ నెల్లూరుకు రావాలనేది వివేకా పట్టుదల. 'సమరసింహారెడ్డి' సినిమాలో బాలకృష్ణలాగా నెల్లూరు రైల్వే స్టేషన్‌లో చేయి ఊపుతూ దిగాలనుకుంటున్నాడు. ఆరోగ్యం బాగా మెరుగుపడినట్లే కనిపిస్తున్నాడు. బహుశా త్వరలోనే మనం నెల్లూరు రైల్వేస్టేషన్‌లో 'సమరసింహారెడ్డి' సీన్‌ను చూడచ్చేమో!

## రత్నంలో 'స్పోర్ట్స్ గాలా-2013'



క్రీడాకారులతో కె.వి.రత్నం

నెల్లూరు ముత్తుకూరురోడ్డులోని ధనలక్ష్మిపురంలోగల రత్నం పబ్లిక్ స్కూలులో ఇటీవల రత్నం విద్యాసంస్థల ఫౌండర్ డైరెక్టర్ కె.వి.రత్నం ఆధ్వర్యంలో వివిధ రకాల ఆటలపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నం రాష్ట్రస్థాయిలో ఆటలపోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు ట్రాక్‌సూట్‌ను బహూకరించి మాట్లాడుతూ తమ పాఠశాలలో అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన బాస్కెట్‌బాల్, టేబుల్‌టెన్నిస్, ఫుట్‌బాల్ కోర్టులు ఉన్నాయన్నారు. ఇన్‌డోర్, అవుట్‌డోర్ గేమ్స్‌లో విద్యార్థులకు ప్రత్యేకశిక్షణ ఇస్తున్నామని తెలిపారు. తదుపరి ప్రిన్సిపాల్స్ సి.వి.సతీష్, ఆర్.అజిత్, పి.ఇ.టి చిట్టిబాబు పర్యవేక్షణలో 600మంది విద్యార్థులకు ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, టేబుల్‌టెన్నిస్, బ్యాడ్మింటన్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, లాంగ్‌జంప్, హైజంప్, 100మీ॥, 200మీ॥, 400మీ॥ పరుగు పందాలలో పోటీలు నిర్వహించి బహుమతులందించారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్‌రావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



❑ కనులవిందుగా...

## శ్రీవారి కళ్యాణోత్సవం



శ్రీవారి జన్మనక్షత్రం శ్రవణాన్ని పురస్కరించుకొని నెల్లూరులోని దర్గామిట్ట టిటిడి కళ్యాణ మండపంలో 9వతేదీ టిటిడి, హిందూధర్మ ప్రచారపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీవారి కళ్యాణోత్సవం కనులవిందుగా జరిగింది. తొలుత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవమూర్తులను కళ్యాణ వేదికపైకి వేదపండితులు వేదగిరి ఫణిశర్మ, నాగేంద్రశర్మ, గోవింద గిరిధర్‌లు కొలువు దీర్చారు. అనంతరం తిరుమంజనం కమనీయంగా సాగించి, గణపతిపూజ, పుణ్యాహవచనం, విశేషారాధన, వరపూజ, కన్యాదానం తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలతో, మంగళమేళాలతో శ్రీవారు ఉభయనాంచారులకు మాంగల్యధారణ గావించారు. ఈ సందర్భంగా గుండాల గురవయ్య బృందం ఆధ్వర్యంలో అన్నమాచార్య కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీవెన్ ప్రింటర్స్ అధినేత నిడిముసలి సురేష్ కుమార్‌రెడ్డి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ధార్మికసలహా మండలి సభ్యులు వాకాటి విజయకుమార్‌రెడ్డి, ధార్మిక సలహామండలి కో-ఆర్డినేటర్ యం.శ్రీహరి, టిటిడి సూపరింటెండెంట్ రాంగోపాల్, కళాదీప్తి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం జ్ఞానసరస్వతీదేవికి ప్రత్యేకపూజలు

కోవూరు నుంచి పాటూరు మీదుగా యల్లాయపాళెం వెళ్లే రోడ్డులో గల పల్లిపాళెం పంచదేవాలయాల్లో వెలసియున్న జ్ఞాన సరస్వతిదేవి ఆలయంలో విద్యార్థుల కోసం ప్రత్యేకపూజలు జరుగుతున్నాయని ఛైర్మన్, సేవారత్న రొటేరియన్, పొమ్మిన సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ నెలాఖరు వరకు ఈ పూజలు జరుగుతాయని, విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించడానికి ప్రతి విద్యార్థి పెన్, పెన్సిల్, రబ్బరు, పుస్తకాలు తెచ్చి పాదాల దగ్గర వుంచి పూజించి ఆశీర్వాదం పొందవచ్చని తెలిపారు. పూజ చేయించుకోదలచినవారు పూజాసామాగ్రి తీసుకురమ్మని కోరుతున్నారు. వివరాలకు 85004 19324 సెల్ నెంబరులో పూజారి ఎ.వి.యస్.శాస్త్రిని సంప్రదించమని తెలిపారు.

PDF Compressor Free Version





## విలక్షణ నాయకుడు

నేటి రాజకీయాలను కుట్రలు, కుతంత్రాలు, వెన్నుపోట్లు, కప్పదాట్లు వంటివి వందశాతం ఆక్రమించేసాయి. వెనక నడుస్తూనే వెన్నుపోట్లు పొడిచే నాయకులు ఎక్కువగా కనిపిస్తారు. కాని జె.కె.కు కుట్రలు తెలియవు, కుతంత్రాలు అతని దరిచేరవు. ఉన్నది ఉన్నట్లుగా కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం ఆయన నైజం. తమ్ముడు తనవాడయినా ధర్మం చెప్పడం ఆయన పద్ధతి. మంచిని మంచిగానే చూస్తాడు. చెడును ఎదుటే చెప్పేస్తాడు. కాబట్టే జె.కె. రెడ్డిని చాలామంది పెద్దమనిషిగా గౌరవిస్తారు. ఎంతోమందికి పలు విషయాల్లో వివాదాలు వచ్చినప్పుడు ఆయన వాటిని సర్దిచెప్పి సర్దుబాటు చేసిన సందర్భాలు ఎన్నో. రాజకీయాల్లో వున్నా కూడా ఎప్పుడూ పర్గరాజకీయాలను ప్రోత్సహించలేదు. గ్రూపులను కూడగట్టలేదు. అందువల్లే ఆయన రాజకీయాలకు చాలాకాలంగా దూరంగా వుంటున్నా ఆయన అభిమానులు మాత్రం ఆయనకు దూరం కాలేదు. ఇప్పటికీ ఆయన ఇంటికి వెళ్ళి ఆయనతో మాట్లాడి తమ సమస్యలు చెప్పుకొని వస్తుంటారు. ఇలాంటి విలక్షణ నాయకుడు నేటి రాజకీయాల్లో లేకపోవడం మనకు పెద్ద లోటేననుకోవచ్చు.

# కళారాధకుడు... కళాపోషకుడు!



నెఫ్జా సుందరరామిరెడ్డితో...



అల్లు రామలింగయ్యతో...



సినీనటి జయప్రదతో...

మడిసన్నాక కూసింత కళాపోసనుండాలోయ్ అని ముత్యాలముగ్గు సినిమాలో రావుగోపాలరావు అన్నట్టు నిత్యం వ్యాపారవేత్తగా, కాంట్రాక్టరుగా, రాజకీయ నాయకునిగా బిజీగా వున్నా ఏదో ఒక సమయాన్ని కళాసంస్థలకు కేటాయించడం జె.కె.రెడ్డి అభిరుచికి తార్కాణం. సాహిత్యం, సంగీతం, నృత్యం అది ఏదైనా కావచ్చు అలసిన మనసుకు సాంత్వన కలిగించే కళారంగమంటే ఆయనకు మక్కువ ఎక్కువ. రాజకీయంలో ఎంత ఎత్తుకు ఎదిగినా కళల పట్ల అనురక్తితో నెల్లూరులోని ఎన్నో కళాసంస్థలకు ఆయన ఆలంబనగా నిలిచారు. 80, 90 దశకాలలో నెల్లూరులోని నెల్లూరు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్(నెఫ్జా), కళాభారతి, కళాసుధ, సిఫ్కా, శివజ్యోతి ఫైన్‌ఆర్ట్ (సిఫా), జయసుధ కల్చరల్ అకాడమీ, సింహపురి నాటక కళాపరిషత్, నటనాథ నాటక కళాపరిషత్, కళాకేంద్రం స్పందన తదితర సాంస్కృతిక సేవాసంస్థలను ఆయన ఇతోధికంగా ప్రోత్సహించేవారు. ఆయనకున్న కళాతృష్ణతో అప్పట్లో నెల్లూరు చుట్టుపక్కల జరిగే సినిమా షూటింగ్‌లలో పాల్గొనే నటీనటులందరికీ ఆయన ఇంట్లోనే ఆతిథ్యం ఇచ్చేవారు. 1989 మార్చి 19న నెల్లూరులో నెఫ్జా, సిఫ్కాలు సంయుక్తంగా కళాక్షేత్రంలో వైభవంగా నిర్వహించిన సినీఅవార్డుల ఉత్సవానికి విచ్చేసిన నెల్లూరుజిల్లాకు చెందిన ప్రముఖ సినీదర్శకులు ముత్యాలసుబ్బయ్య, ప్రసిద్ధ సినీనటులు చంద్రమోహన్, రఘు, దగ్గుపాటి రాజా తదితరులు తమ స్పందనలో మిక్కిలి ఆనందాన్ని ప్రకటించారు. అంతటితో అయితే ఇది మామూలు విషయం. వారి ఆనందం కేవలం అవార్డులు అందుకోవడం వరకే కాదు. నెల్లూరు ఆతిథ్యం పట్ల అంతులేని ఆనందాన్ని పొందామని ప్రకటించడం విశేషం. ఆ అతిథ్యంలో జె.కె.రెడ్డి పాత్ర ఎనలేనిదన్న విషయం ఇక్కడ గమనార్హం. ఇలా కళపట్ల అభిమానంతో ఆయన మనుబోలులో వెంకటేశ్వర ప్యాలెస్ నిర్మించారు. తన ఇంటికి వచ్చి అడిగిన ప్రతి ఒక్కరికి లేదు అనకుండా ధనసహాయం, మాట సహాయం చేయడం ఆయన నైజం. అందుకే స్వర్గీయ కవి, సంపాదకులు ఐనారె అన్నాడు "సకల సజ్జనులకు కలకండ జె.కె" అని. "మంచియన్నది పెంచుమన్నా" అంటూ తన మంచిదనంతో అన్నివర్గాల చేత మంచి అనిపించుకున్న జె.కె.రెడ్డికి ఓపిక కూడా ఎక్కువే. ఎంతటి చిన్నవ్యక్తినైనా గౌరవించడం, ఓపిగ్గా వారు చెప్పేది విని సమాధానం చెప్పడం ఆయనకున్న మంచిలక్షణం. ఆయనకున్న కళారాధనతో ఎక్కడ సాహిత్యసభ జరిగినా, సాంస్కృతిక ప్రదర్శన జరిగినా ఎంతటి పనిఒత్తిడిలోనైనా తప్పక పాల్గొనేవారు. కళాసంస్థల్లో చిన్నసంస్థ, పెద్దసంస్థ అన్న భేదం లేకుండా అందర్నీ గౌరవించే గొప్ప వ్యక్తి జె.కె.రెడ్డి.

కళారాధన తమ తండ్రి నుండే తమకు వారసత్వంగా వచ్చిందనడానికి చక్కని నిదర్శనమే జక్కా సోదరులు తమ తండ్రి మరణానంతరం 'జక్కా రంగారెడ్డి స్మారక పద్యకళాపరిషత్'ను స్థాపించి పద్యకళను బ్రతికించడానికి చేస్తున్న కృషి.



నూతన్‌ప్రసాద్‌తో...



చరణ్‌రాజ్‌తో...



జె.వి.సోమయాజులను సత్కరిస్తున్న జక్కా సోదరులు


శుభాకాంక్షలు

మంచికి ఓకే... మమతకు ఓకే
దానానికి ఓకే... ధైర్యానికి ఓకే
ఏ మంచి పనికైనా ఓకే అనే
మా జె.కె. అన్న
జీవిత సాఫల్య పురస్కారాన్ని
అందుకుంటున్న శుభతరుణంలో
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.



మాగుంట వెంకటనారాయణరెడ్డి
నెల్లూరు.



PDF Compressor Free Version



# మానవత్వానికి నిలువెత్తు సంతకం జక్కా కుటుంబం



ఆధునిక శోభను సంతరించుకున్న టౌన్‌హాలు



ఆపన్నులను ఆదుకుంటున్న క్యాన్సర్ ఆసుపత్రి



ఆహ్లాదాన్ని పంచుతున్న చిల్డ్రన్స్ పార్క్

జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన కుటుంబం జక్కా కుటుంబం. తండ్రి ఎలా వుండాలనడానికి స్వర్గీయ జక్కా రంగారెడ్డి ఒక రోల్‌మోడల్ అయితే అన్నదమ్ములు ఎలా వుండాలనేదానికి ఆయన తనయులు నలుగురూ ఆదర్శం. ఇందుకూరుపేట మండలం జగదేవిపేట వారి స్వగ్రామం. జక్కా రంగారెడ్డి ఆదర్శరైతు. వ్యవసాయాన్ని ఆరోప్రాణంగా భావించేవాడు. సాటిమనిషిని ఆదుకోవాలనే గుణాన్ని జక్కా సోదరులు తండ్రి నుండే అలవర్చుకున్నారు. అన్నదమ్ముల మధ్య అన్యోనతకు రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు ఉదాహరణగా చెప్పుకుంటారు. జక్కా రంగారెడ్డి, కామేశ్వరమ్మలకు రెండవ కుమారుడు జె.కె.రెడ్డి. ఆయన పూర్తి పేరు జక్కా కోదండరామిరెడ్డి. జె.కె.రెడ్డి అన్న జక్కా రాధాకృష్ణారెడ్డి కాగా తమ్ముళ్లు శ్రీనివాసులరెడ్డి, శివనారాయణరెడ్డిలు. జె.కె.రెడ్డి తన అన్నను ఎంతగా అభిమానిస్తాడో ఆయన తమ్ముళ్లు జె.కె.ని అంతగా గౌరవిస్తారు. ఈ నలుగురి అన్యోన్యత చూడలేక కాబోలు విధి రాధాకృష్ణారెడ్డిని కారుప్రమాదం రూపంలో ఆ కుటుంబానికి దూరం చేసింది.

జె.కె. కుటుంబం నెల్లూరు జిల్లా ప్రజలకు ఎంతగా సేవచేసిందనడానికి ఎన్నో ఆనవాళ్లున్నాయి. నెల్లూరు జిల్లాలోనే కాదు, చుట్టుపక్కల పది జిల్లాలలో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు గుర్తుకొచ్చే పేరు జక్కా సుజాతమ్మ క్యాన్సర్ నిర్ధారణ కేంద్రం. నెల్లూరు, పొదలకూరురోడ్డులో ఈరోజు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు సాంత్వన చేకూర్చే దేవాలయంగా వున్న క్యాన్సర్ వైద్యాలయానికి పునాదిరాయి వేసింది జె.కె.రెడ్డి సోదరుడైన జె.యస్.రెడ్డే. క్యాన్సర్ నిర్ధారణ కేంద్రంగా మొదలైన ఈ ఆసుపత్రి ఈరోజు పూర్తిస్థాయిలో క్యాన్సర్ వ్యాధికి చికిత్సనందించే స్థాయికి ఎదగడం చూస్తున్నాం. రేబాల లక్ష్మీనరసారెడ్డి వంటి మహోన్నత దాత నిర్మించిన టౌన్‌హాల్ జీర్ణావస్థకు చేరితే, దాని జీర్ణోద్ధరణకు నడుం కట్టింది జె.యస్.రెడ్డే కావడం గమనార్హం. తన సొంత నిధులతో ఆయన టౌన్‌హాల్‌ను ఎంతో అందంగా నిర్మించి నెల్లూరు కళాకారులకు అంకితం చేసారు.

నెల్లూరు నగరవాసులకు సినిమాహాళ్లు తప్పితే మరోవినోదం అంటూ లేని తరుణంలో ఆదిత్యనగర్‌లో చిల్డ్రన్స్ పార్కుకు రూపకల్పన చేసింది జె.యస్.రెడ్డే. జన్మభూమి క్రింద 3కోట్ల వ్యయంతో జె.యస్.రెడ్డి దాతృత్వంతో ఈ పార్కును ఎంతో అందంగా నిర్మించి నెల్లూరు ప్రజలకు కానుకగా అందజేయడం జరిగింది. ఒకప్పుడు ఈ పార్కు స్థలంలో కంపోస్ట్‌యార్డ్ వుండేది. ఈ మార్గంలో వెళ్లాలంటేనే ప్రజలు భయపడేవాళ్లు. కాని ఈరోజు ఈ మార్గంలో వెళ్లడానికే ఇష్టపడుతున్నారు. చిల్డ్రన్స్‌పార్కు వల్ల అంత అందంగా తయారైందీ ప్రాంతం. పార్కుతో ఆదిత్యనగర్ రూపురేఖలే మారిపోయాయి. పొలాలకు, స్థలాలకు మంచిరేట్లు వచ్చాయి. రైతులు కోటీశ్వరులయ్యారు. ఈ ప్రాంతంలో పొలాలు, స్థలాలున్న వాళ్లు జె.యస్.రెడ్డిని ఆజన్మాంతం గుర్తుపెట్టుకోవాల్సిందే.

జె.కె.రెడ్డి స్వగ్రామమైన జగదేవిపేటకు ఆ కుటుంబం అందించిన సేవలు అన్నీ ఇన్నీ కావు. గ్రామంలో ఆసుపత్రికి భవనాలు నిర్మించి ఇచ్చారు. గ్రామంలో కల్యాణ మండపం కోసం స్థలాన్ని ఇచ్చారు. రెడ్డి జనసేవాసంఘం అనే సంస్థ ద్వారా ఎందరో విద్యార్థుల చదువుకు ఆర్థికంగా చేయూతనందిస్తున్నారు. జె.కె.కుటుంబం ద్వారా ఎంతోమంది ప్రయోజనం పొందారు. కాబట్టే వాళ్లెవరూ ఆ కుటుంబాన్ని మరిచిపోరు.



## జె.కె.రెడ్డికి 'హరివిల్లు' జీవిత సాఫల్య పురస్కారం

నెల్లూరు పురమందిరంలో ఈనెల 17న హరివిల్లు క్రియేషన్స్ మాజీఎమ్మెల్యే జె.కె.రెడ్డిని జీవితసాఫల్య పురస్కారంతో సత్కరించనున్నట్లు 'హరివిల్లు' వ్యవస్థాపక అధ్యక్షులు దోర్నాల హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డు ప్రదాతలుగా నెల్లూరుకు చెందిన ప్రముఖ సినీనిర్మాత సి.కల్యాణ్, సినీ హాస్యనటుడు ఎ.వి.ఎస్, అమరావతి కృష్ణారెడ్డిలు, ముఖ్య అతిథులుగా సామంతు గోపాలరెడ్డి, కె.వి.రత్నం, ఎ.వి.కృష్ణారెడ్డి, డా॥జి.రామచంద్రారెడ్డి, దేవరాల సుబ్రహ్మణ్యం యాదవ్, జె.వి.రెడ్డి, తుంగా శివప్రభాత్‌రెడ్డి, కె.వి.సుధాకర్‌రాజు, హజరత్‌బాబు, వాస్తు రామచంద్రరావులు పాల్గొంటారని తెలిపారు.

ఈ సందర్భంగా రవితేజ ఆర్కెస్ట్రా మ్యూజిక్‌నైట్, నవ్వుల హరివిల్లు, నారాయణమూర్తి డ్యాన్స్ అకాడమి డ్యాన్స్ ఈవెంట్‌లు వుంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమానికి జె.కె. అభిమానులు, కళాభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.



PDF Compressor Free Version



# ంద వేడుక

రువాయి)

మనకు 'లాయర్' పత్రికలో కనిపిస్తుంది. స్వర్గీయ ప్రభు సమర్థవంతంగా నిర్వహిస్తున్నాడు. ఈరోజు ప్రాధాన్యతనిస్తున్నారు. వాస్తవాల కంటే వక్రీకరణలకే తెలుసుకోకుండానే బ్రేకింగ్‌న్యూస్ పేరుతో తమకు యర్' పత్రిక దూరంగా వుంటుంది. నేను ఎక్కడ టే 'లాయర్'ను చదువుతుంటాను. ఈరోజు ఇక్కడ భినందనలు తెలుపుతున్నాను.

**- ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం**

నెల్లూరులోనే. గాయకుడిగా విశ్వమంతా తిరిగినా ంచిపోతుంది. నేను గాయకుడిగా ఈ ఆంధ్రాక్లబ్‌లోనే ఈ క్లబ్ అంటే నాకెంతో ఇష్టం. నెల్లూరు అంటే మి గుడి... ఇవన్నీ మధురానుభూతిని కలిగిస్తాయి. ంగం వినాలి అన్నంత గొప్పగా ఆయన ప్రసంగం మీదైనా సరే అనర్గళంగా మాట్లాడేవాడు. ఆయన శుభప్రదమైన వార్తలతో ముందుకెళ్లాలి. నెల్లూరులో ంబమూర్తి విగ్రహాన్ని ఏర్పాటుచేయనున్నాం. ఈ దించాలి.

**-సి.యం.కె.రెడ్డి**

. డాక్టర్లుగా, కళాకారులుగా, ఆడిటర్లుగా... ఇలా మొదటి స్టార్‌హోటల్ సవేరా కట్టిన వాళ్లు మన నుండే తెలుగువాళ్లు ఇక్కడ అధికంగా వున్నారు. వున్నారు. పేరుమోసిన పారిశ్రామిక, వ్యాపారవేత్తలు సమయంలోనే ఇంతమంది ఇక్కడ చేరడం నాకు త్యేక అనుబంధముంది. చెన్నైలోని తెలుగువారు ఏ ండా ప్రచురిస్తుంటారు.

**- సింగీతం శ్రీనివాసరావు**

వొదిలి మదరాసు నగరానికి వచ్చి 60సంవత్సరాలు ల్లూరు వాళ్ళంతా ఒకచోటకు చేరడం తొలిసారిగా ల్లా నుండి వివిధ ప్రాంతాలకు వెళ్ళి పలురంగాలలో గుర్తించి సముచిత రీతిలో సత్కరించుకోవడం శు మంతా ఒక్కటై ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తులుగా రం. "లాయర్" పత్రికను మూలంగా చేసుకుని ఆ ఈరోజు మనం శివప్రభాత్‌రెడ్డిని గౌరవించుకోవడం లాంటి అపురూపమైన నెల్లూరీయుల కార్యక్రమాలు అభినందిస్తున్నాను.

**- శివప్రభాత్‌రెడ్డి**

ప్రపంచవ్యాప్తంగా వున్న నెల్లూరీయులతో కూడిన ను మొదలుపెట్టి 5 లేదా 6 సంపుటీల ద్వారా నెల్లూరు సంకల్పంతో లాయర్ చేస్తున్న ప్రయత్నమే ఈ నెల్లూరీయుల ర్గులను మూలంగా చేసుకుని గత యేదాది సెప్టెంబర్ మాసంలో న్న నెల్లూరీయులతో ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. పేరుకు ఇది యులనంతా ఒకచోటుకు చేర్చడమే. బెంగుళూరు కార్యక్రమం స్ఫూర్తితో .రెడ్డి, రవి సన్నారెడ్డిల సహకారంతో ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసి ఇంత ఈ మహత్‌కార్యానికి చేయూతనిచ్చిన వారందరికీ నా హృదయపూర్వక లో నిష్ణాతులైన యస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారికి, ముప్పవరపు వెంకయ్య ఏర్పాటుచేసిన తుంగా అవార్డు గ్రహీతలుకావడం ఆ ముగ్గురూ ఈరోజు ఈ ఇంత మంది నెల్లూరీయులు పథం కలపడం, వారందరితో నాకు పరిచయం కరించిన శ్రీసిటీ అధినేత రవిసన్నారెడ్డిగారికి, బెంగుళూరు సభను విజవంతంచేసిన ములకూ నెల్లూరు నుండి ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన నా మిత్రులకు, మీ అందరి ఆదరణ నాపై మరింతబాధ్యతను పెంచుతుంది. మీ ఆశీస్సులే అండగా లో నిలపడానికి కృషిచేస్తాను. పేరుపేరునా అందరికీ మరోసారి నా ధన్యవాదాలు. త్రిక పక్షాన అతిథులందరినీజ్ఞాపికలతో తుంగా శివప్రభాత్‌రెడ్డి ఆయన కుమారుడు సిన జి.వి.చౌదరి, కె.సుధాకర్. కె.దశరథరావులతో పాటు హరివిల్లు టీమ్‌ను డా॥ గ్యశాఖామాత్యులు హెచ్.వి.హంగ్డే ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విచ్చేసి . దాదాపు 500లకుపైగా నెల్లూరీయులు పాల్గొన్న ఈ వేడుకలో బెంగుళూరు గా నిర్వహించిన కె.అనిల్‌కుమార్‌రెడ్డిని, రవిసన్నారెడ్డిని, జె.కె.రెడ్డిని "లాయర్" రినీ రవిసన్నారెడ్డి శాలువాలతో సత్కరించి ఆహ్వానం తెలిపారు.

డ్డి రాఘవేంద్రరెడ్డిలతో పాటు అనేక మంది ప్రముఖులు, వ్యాపారవేత్తలు, మావేశంలో పాల్గొన్నారు. మొత్తం మీద ఈ చెన్నై నెల్లూరీయుల కలయిక బగజేసిందనడంలో సందేహంలేదు. ఇంత మంది నెల్లూరీయులను ఒక్క కే ఫ్లాట్‌ఫాం.

# వసంతలక్ష్మికి సప్తగిరి సేవామణి అవార్డు




వసంతలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ శ్రీమతి టి.వసంతలక్ష్మికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన దూరదర్శన్ వారి 'సప్తగిరి సేవామణి' అవార్డు లభించింది. ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో దూరదర్శన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ శైలజాసుమన్, అడిషనల్ జాయింట్ డైరెక్టర్ సదరన్ రీజియన్ జయలాల్, మన రాష్ట్ర ప్రథమ మహిళ విమలానర్సింహన్‌లు ఆమెకు అవార్డునందజేశారు.

# శ్రీసిటీలో ఇసుజో కార్ల ఫ్యాక్టరీ

## రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం



నెల్లూరు ప్రజలకు మరీ ముఖ్యంగా సూళ్లూరుపేట, తడ వాసులకు ఇదో పెద్ద శుభవార్త. రాష్ట్రంలోనే తొలి కార్లఫ్యాక్టరీ నెల్లూరుజిల్లా తడ మండలంలోని శ్రీ సిటీ సెజ్‌లో నిర్మాణం కానుంది. ఈమేరకు జపాన్‌కు చెందిన ఇసుజో కార్ల కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. వంద ఎకరాల స్థలంలో 1500కోట్ల వ్యయంతో నిర్మించే ఈ ఫ్యాక్టరీలో 2వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. గతంలో విశాఖపట్నం వద్ద వోక్స్‌వ్యాగన్ కార్ల ఫ్యాక్టరీ అనుకుంటే అది వెనక్కి పోవడం తెలిసిందే! జనరల్ మోటార్స్ ఫ్యాక్టరీ వస్తుందనుకుంటే అదీ రాలేదు. కాని శ్రీసిటీకి మాత్రం ఇసుజో కార్ల ఫ్యాక్టరీ రానుంది. శ్రీసిటీ యం.డి రవిసన్నారెడ్డి కృషి ఫలించి ఈ ఫ్యాక్టరీ శ్రీసిటీకే మంజూరైంది.

# కాంగ్రెస్ పని హాయి!

(మొదటిపేజీ తరువాయి)

వెనకడుగువేసినా టీఆర్ఎస్ అవిశ్వాసతీర్మానానికి నోటీసిచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్, మజ్లిస్, సీపీఐ, సీపీఎం, బీజేపీ, లోక్‌సత్తా వంటి పార్టీలన్నీ కూడా ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలుకుతామని ప్రకటించాయి. చంద్రబాబు కూడా పచ్చజెండా వూపివుంటే రాష్ట్ర రాజకీయాలు ఎంతో రసవత్తరంగా మారేవి. ప్రభుత్వం నిలుస్తుందా? కూలుతుందా? అనే టెన్షన్ వాతావరణం నెలకొని వుండేది. చంద్రబాబు అవిశ్వాస తీర్మానం వైపు మొగ్గుచూపివుంటే కిరణ్ సర్కార్ సంకటంలో పడివుండేది.

కాని తోకపార్టీలు పెట్టే అవిశ్వాసతీర్మానానికి తాము మద్దతిచ్చేది లేదని ప్రకటించడం ద్వారా చంద్రబాబు కాంగ్రెస్ నెత్తిన పాలుపోసాడు. వారి పాలిట రక్షకుడయ్యాడు. ఈరోజు కాంగ్రెస్ నాయకులు సోనియా, రాహుల్‌ల కంటే చంద్రబాబు పట్లే ఎక్కువ కృతజ్ఞత ప్రకటిస్తున్నారు. తాను అవిశ్వాసానికి మద్దతునిస్తే ప్రభుత్వం పడిపోతుందని తెలిసినా ఆయన ఎందుకు వెనక్కు తగ్గాడు అన్నది ప్రశ్న? కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇప్పటి కిప్పుడు కూలదోయాలన్న ఆలోచన చంద్రబాబుకు లేదు. ఎందుకంటే ఆయన భయాలు ఆయనకున్నాయి. ఇప్పుడు ప్రధాన ప్రతిపక్ష నేతగానన్నా వున్నాడు. ఎన్నికలు జరిగితే ఆ ప్రతిపక్ష హోదా కూడా వుంటుందో, వుండదోనన్న భయం. ప్రస్తుతం రాష్ట్రంలో జగన్ హవా నడుస్తుంది. తెలంగాణలో వైయస్సార్, కాంగ్రెస్, టీఆర్ఎస్‌ల మధ్య ముఖాముఖీ పోటీ వుంటుంది. ఈ వాతావరణంలో ఎన్నికలు జరిగితే వైయస్సార్సీ గెలుస్తుంది. ప్రతిపక్షంలో కాంగ్రెసా... తెలుగుదేశమా? అని చెప్పలేని పరిస్థితి. ఈ పొజిషన్‌ను కొనితెచ్చుకోవాలా అనేది చంద్రబాబు ఉద్దేశ్యం.

అధికారమే లక్ష్యంగా చంద్రబాబు పాదయాత్ర చేస్తున్నారు. షుగర్, బి.పి. వంటివి వచ్చినా ఆపకుండా కొనసాగిస్తున్నాడు. ఆయన పాదయాత్ర చేయసాగాక పార్టీ పరిస్థితి కొంత మెరుగుపడిందని వాళ్ల పాటికి వాళ్లు అంచనా వేసుకుంటున్నారు. జగన్ జైలుకెళ్లి ఈ జూన్‌కు ఏడాదవుతుంది. రాష్ట్రంలో జగన్ హవా కొంత తగ్గిందనే ప్రచారం జరుగుతుంది. జగన్ ఎన్నికల దాకా జైలు నుండి బయటకు రాలేకపోతే, వైయస్సార్సీకి నాయకత్వం లేక బలహీనపడుతుందని చంద్రబాబు నమ్మకం. నిర్ణీత గడువు ప్రకారం ఎన్నికలొస్తే అప్పటికి జగన్ హవా తగ్గుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం, టీఆర్ఎస్‌లు దాదాపు ఒక స్థాయిలో సీట్లను చీల్చుకుంటాయి. హంగ్ ఫలితాలు వస్తాయి. కనీసం అప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోయినా ప్రభుత్వ నిర్మాణంలో కీలకపాత్ర పోషించే అవకాశమైనా దక్కుతుందని చంద్రబాబు ఆలోచన.

ఇంత దూరాలోచన వుండబట్టే ఆయన విలువలు, సిద్ధాంతాలను పక్కనపెట్టి కాంగ్రెస్‌పార్టీకి వాచ్‌మెన్‌లాగా మారాడు.



ఈ నెల 12, 13తేదీలలో గుంటూరులో ఏపి లేబర్ వెల్ఫేర్‌బోర్డు నిర్వహించిన స్పోర్ట్స్‌మీట్‌లో విజేతలుగా నిలిచిన గూడూరు నెలక్యాస్ట్ ఫ్యాక్టరీ సిబ్బందికి షీల్డును అందజేస్తున్న నిర్వాహకులు






PDF Compressor Free Version



# శుభాకాంక్షలు



మంచి మనసున్న మనిషి
మానవతా విలువలున్న మహామనీషి
అందరికీ శ్రేయోభిలాషి
నిష్కల్మష హితైషి
మాకు హితుడు, సన్నిహితుడు, ప్రాణస్నేహితుడు

## శ్రీ జె.కె.రెడ్డి గారి

మహోన్నత ప్రస్థానానికి, అత్యున్నత స్థానానికి
జీవితసాఫల్య పురస్కారాన్ని
హరివిల్లు నుండి అందుకుంటున్న సంతోష సమయంలో
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.



**రత్నం విద్యాసంస్థలు**
ఆంధ్రప్రదేశ్

కదంబం

## నిస్సహాయ

ముకుంద రామారావు
హైదరాబాద్, 99083 47273.



ముడతలు పడదు
ముక్కలు కాదు
ఆకాశం

శాంతించదు
సంచిలోకి రాదు
సముద్రం

కనపడదు
గుప్పిట్లోకి రాదు
గాలి

ఎవరి మాటా వినవు
వేటికీ లొంగవు
ఎండ వాన చలి

అదిలించక అడ్డుకోక
నిస్సహాయంగా
భూమి నీరు

## గాలి

నిద్రపోని
గాలి పక్షి
ఆడుతూ పాడుతూ
భూభాగమంతా
ఎగురుతుంది

దాని రెక్కలు
అలసిపోసంత వరకే
ప్రపంచానికి నిశ్చింత

## మేటికవయిత్రులకు "సృజన" సత్కారం



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8న నెల్లూరు పురమందిరంలో సృజన సాంస్కృతిక వేదిక నిర్వహించిన రాష్ట్రస్థాయి మహిళల కవితల పోటీలో విజేతలైన కవయిత్రులను ఘనంగా సత్కరించింది. ఈ పోటీలో బుచ్చిరెడ్డి పాళెంకు చెందిన దేవరాయపల్లె నాగజ్యోతి ప్రథమ, ఖమ్మంకు చెందిన పురిమళ్ళ సునంద ద్వితీయ, నిడుబ్రోలుకు చెందిన యక్కంటి పద్మావతి తృతీయ స్థానంలో నిలువగా, నెల్లూరుకు చెందిన కవయిత్రులు ములుగు లక్ష్మి, మైథిలి, ధూర్జటి సరస్వతీదేవి ప్రోత్సాహక బహుమతులను పొందారు. కవితలపోటీతో పాటు నిర్వహించిన క్విజ్, పాటలపోటీ, నృత్యపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందించారు. తదుపరి రవితేజ ఆర్కెస్ట్రాచే జరిగిన సినీ సంగీత విభావరి అందరినీ అలరించింది. కార్యక్రమంలో సృజన అధ్యక్షులు దగ్గుపాటి రాధాకృష్ణ, కనకమేడల రాజ్యలక్ష్మి, కావూరి అరుణశ్రీ, గురుకృప కళాక్షేత్రం అధినేత్రి సురభి గాయత్రి, సిపిడిఓ ప్రభావతమ్మ, డి.వేదపల్లి, స్మార్ట్ క్లినిక్ అధినేత డా॥ మారం సుధాకర్, రచయిత బిరుదవోలు రామిరెడ్డి, విజయవాడ ఆర్టీసీ అధికారి, కవి అక్బర్ బాషా, హరినీరజ, బి.వి.నరసింహంలు పాల్గొన్నారు.

# లోకేష్‌కు పార్టీని అప్పగించాలి

### - కాంగ్రెస్ నేతల డిమాండ్

గల్పిక

అది బాంబుల మోతలు వినిపించని భాగ్యనగరం. హైటెక్‌రత్న, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసం. పాదయాత్రలో రెండురోజులు విరామం తీసుకుని ఆయన ఇంటికొచ్చి వున్నాడు. రాత్రంతా కాళ్ళు నొప్పులుగా వుండడంతో తన సతీమణి భువనేశ్వరి చేత పట్టించుకుని హాయిగా నిద్రపోయాడు. బాగా తెల్లారింది. చంద్రబాబుకు మెలకువ వచ్చింది. తనకిష్టమైన దినపత్రికలు రెండింటిని తిరగేసి కాఫీ తాగాడు. అంతలో తన కోసం కొందరు రిప్రజెంటేటివ్‌లు ఎవరో వచ్చి వున్నారని పి.ఏ చెప్పడంతో వాళ్లను లోపలకు పంపించమన్నాడు. మొదట ఒక రిప్రజెంటేటివ్ వచ్చి... సార్, మాది బ్యాండ్‌బామ్ కంపెనీ, మా బామ్ వాడితే నొప్పులు చిటికెలో మాయం అవుతున్నట్లు మీరు ఒక యాడ్‌లో నటించాలి. మీరు నటించే యాడ్‌తో మా సేల్స్ ఎక్కడికో వెళ్లిపోతాయి అని చెప్పాడు. దానికి చంద్రబాబు... రేపు ఎన్నికలలో మా పార్టీ అధికారంలోకి రాకపోతే నేనెలాగూ ఖాళీగా వుంటాను, అప్పుడు నటిస్తాలే అని హామీ ఇచ్చాడు. అందుకు ఆ వ్యక్తి... అలాగయితే మీరు మా యాడ్‌లో నూరుశాతం నటించినట్లేనని హ్యాపీగా వెళ్లిపోయాడు. తర్వాత 'ఇంబాక్' షూకంపెనీ రిప్రజెంటేటివ్ వచ్చాడు. సార్, మీరు మా షూకంపెనీ అడ్వర్టయిజ్‌మెంట్‌లో నటించాలి. మీరు మా షూ వేసుకోబట్టే ఇన్ని వేల కిలోమీటర్ల పాదయాత్ర చేయగలిగానని చెప్తున్నట్లు నటించాలని కోరారు. అందుకు చంద్రబాబు... వచ్చే ఎన్నికల తర్వాత కూడా నేను సీఎంను కాకపోతే అలాగే చేస్తాలే బాబు అని చెప్పాడు. మీరు ఆ మాట అన్నారంటే అగ్రిమెంట్ రాసిచ్చినట్లే సార్ అని అతను కూడా వెళ్లిపోయాడు.

అప్పుడే చంద్రబాబు ఇంటి ఎదుట అలజడి మొదలైంది. వేలాదిమంది జనం అక్కడ గుమికూడి వున్నారు. వాళ్లందరి చేతుల్లోనూ కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీల జెండాలున్నాయి. వాళ్లంతా "లోకేష్‌బాబు జిందాబాద్", "లోకేష్ బాబుకు తెలుగుదేశం నాయకత్వ బాధ్యతలు అప్పగించాలి" అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తున్నారు. చంద్రబాబు బయటకొచ్చి చూసాడు. ఆయన కళ్లు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. కారణం... అక్కడ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, వి.హెచ్.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య... ఇంకోపక్క చూస్తే వై.యస్.విజయమ్మ, షర్మిల, వై.వి.సుబ్బారెడ్డి, అంబటి రాంబాబు, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, కొండా సురేఖ, భూమా శోభానాగిరెడ్డి వంటి నేతలున్నారు. వీళ్లంతా కూడా లోకేష్‌బాబుకు తెలుగుదేశం నాయకత్వం అప్పగించాలి అని నినాదాలు చేస్తున్నారు. నిద్ర లేచిందే మొదలు తనను తిట్టడమే పనిగా పెట్టుకునే కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు తన కొడుకు కోసం అంతగా తాపత్రయపడుతుండేసరికి చంద్రబాబు చలించిపోయాడు. ఆయన హృదయం ఒకటిన్నరకిలో బరువెక్కింది. ఆనందంతో కళ్ళల్లో నీళ్లు నయాగారా జలపాతంలా దూకసాగాయి. ఆయన ఆ ఉద్వేగాన్ని ఆపుకోవడానికి అరగంట పట్టింది. తర్వాత తనను తాను అదుపుచేసుకుని మీరు మా బాబు లోకేష్‌బాబు మీద చూపిస్తున్న అభిమానానికి ధన్యుడిని. రాహుల్‌గాంధీ, జగన్మోహన్‌రెడ్డిల కంటే మీరు లోకేష్ మీద ఆసక్తి చూపిస్తున్నారు. లోకేష్ పట్ల మీకింత పాజిటివ్ ఆలోచన వుందని తెలిసి వుంటే... 2009ఎన్నికలలోనే ఆయనను ప్రచారంలోకి దించి వుండేవాడిని... మీ కోరిక మేరకు లోకేష్‌ను పూర్తిగా రాజకీయాలలోకి దించుతాను. పార్టీ బాధ్యతలు కూడా ఆయనకే అప్పగిస్తాను అని హామీ ఇచ్చాడు. అప్పుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి వుండి... దించడమే కాదు, వచ్చే ఎన్నికలలో ఆయనను రాష్ట్రంలో 294అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రచారానికి తిప్పాలని కోరాడు. చంద్రబాబు అలాగేనని ఒప్పుకున్నాడు. దాంతో వచ్చిన కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు బాణాసంచా కాల్చుకుంటూ ఆనందంతో తిరుగుముఖం పట్టారు.

వాళ్లు వెళ్లిన కొద్దిసేపటికే "మాకొద్దు బాబు లోకేష్ బాబు" అని నినాదాలు చేస్తూ చేతుల్లో తెలుగుదేశం జెండాలతో కొంతమంది కార్యకర్తలు అక్కడకు వచ్చారు. వారిలో పయ్యావుల కేశవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, రేవంత్‌రెడ్డి, కడియం శ్రీహరి, టి.దేవేందర్‌గౌడ్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, యనమల రామకృష్ణుడు వంటి నేతలున్నారు. వాళ్ల నినాదం విని చంద్రబాబుకు అరికాళ్లో మండింది. అవతల మన వాళ్లు కాదనుకున్న కాంగ్రెస్, వైకాపా నేతలేమో లోకేష్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు... మనవాళ్లు అనుకున్న మీరేమో లోకేష్ నాయకత్వాన్ని వద్దంటున్నారు... ఇది అన్యాయం కాదా? నమ్మకద్రోహం కాదా? అని ప్రశ్నించాడు.

అందుకు సోమిరెడ్డి... 1995లో తన తాత ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి పదవి నుండి దించేసినందుకు లోకేష్‌బాబు మీ మీద కక్ష గట్టినట్లున్నాడు. ఆరోజు పార్టీలో వుండి మీరెలా మీ మామ ఎన్టీఆర్‌ను పదవీచ్యుతులను చేసారో, ఈరోజు లోకేష్ కూడా పార్టీలోనే వుండి మిమ్మల్ని, పార్టీని అడ్రస్‌లేకుండా చేయాలనుకుంటున్నాడు అని చెప్పాడు. ఆ మాటకు చంద్రబాబు ఆశ్చర్యంగా నోరెళ్లబెట్టి అదెలా... అని ప్రశ్నించాడు. అప్పుడు సోమిరెడ్డి అక్కడే ఒక టీవీని పెట్టి తన జేబులో నుండి ఒక సిడిని సిడి ప్లేయర్‌లో పెట్టి ఆన్ చేసాడు. టీవీలో దృశ్యాలు రాసాగాయి.

అది చిత్తూరుజిల్లాలోని ఓ గ్రామం. ప్రజలనుద్దేశించి లోకేష్ మాట్లాడుతూ... ఈ దేశంలోనే కులపిచ్చి, మతపిచ్చి, అవినీతి పిచ్చి వున్న ఏకైక పార్టీ తెలుగుదేశం... అవునంటారా? కాదంటారా? అని ప్రశ్నించాడు. ప్రజలు ఈలలు వేస్తూ, చప్పట్లు చరుస్తూ అవును అవును... అంటూ అరిచారు. అందుకే మీరు ఈ తెలుగుదేశంను ఏం చేయాలనుకుంటున్నారు అని లోకేష్ ప్రశ్నించాడు. దాన్ని నామరూపాలు లేకుండా చేస్తాం బాబు అని జనం నుండి సమాధానం. టీవీలో ఈ దృశ్యాలు చూసి చంద్రబాబుకు మతిపోయింది. కాంగ్రెస్, వైకాపా వాళ్లు లోకేష్ కోసం ఎందుకొచ్చి నినాదాలు చేసారో అప్పుడర్థమైందాయనకు...!

# హరహర మహాదేవ ...శంభోశంకర

### భక్తులతో పోటెత్తిన శైవక్షేత్రాలు





హరహర మహాదేవ... శంభోశంకర అంటూ భక్తజనాలు భక్తిశ్రద్ధలతో పరమేశ్వరుని పూజించారు. నగరంలోని అన్ని శైవక్షేత్రాలలో ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేడుకలు అంబరాన్నంటాయి. తెల్లవారుజామున శ్రీస్వామివారికి క్షీరాభిషేకం, బిల్వార్చన తదితర విశేషపూజలను, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. రాత్రి లింగోద్భావాభిషేకాలను భక్తులు భక్తిశ్రద్ధలతో చేసారు.

నెల్లూరులోని మూలాపేట శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ ప్రధానార్చకులు సుబ్రహ్మణ్య గురుకుల్ ఆధ్వర్యంలో మూలస్థానేశ్వరుని మూలవర్లకు క్షీరం, పెరుగు, నెయ్యి, పంచామృతం, తేనె, పన్నీరు, గంధం, విభూది తదితర సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం దంపతులు, నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, ఉత్సవాల అధికారి, దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమీషనర్ వేగూరు రవీంద్రరెడ్డి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. మూలాపేటలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో వహాబ్‌పేట శ్రీ ఉమామహేశ్వరి దేవస్థానం, సంతపేట శ్రీభ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం, నవాబుపేట మల్లేశ్వరస్వామి ఆలయం, ఉస్మాన్‌సాహెబ్‌పేట కాశీవిశ్వేశ్వరాలయం తదితర శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విశేషపూజలు, లింగోద్భవాభిషేకాలు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాల తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.

మంగళవారం మూలస్థానేశ్వరస్వామి రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులు ఈ రథోత్సవాన్ని తిలకించారు.

## మేషం

అశ్వని, భరణి, కృత్తిక 1 పాదము

ఆర్థికంగా కొద్దిపాటి ఇబ్బందులుంటాయి. సంస్థలను, పరిశ్రమలను నిర్వహించే వారు ఋణాలు కొరకు ప్రయత్నిస్తారు. అదనపు ఆదాయప్రయత్నాలు విజయవంతం కాకపోవచ్చును. పట్టువిడుపులతో సమస్యలను చక్కబెట్టుకొనడం అవసరం. అన్నింటా టెన్షన్ ఎక్కువగా ఉంటుంది. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, అధికారుల నుండి వత్తిడి బాగా ఉంటుంది.

## వృషభం

కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2పాదాలు

వృత్తిపరంగా అభివృద్ధి, వ్యాపారవర్గాల వారికి ఆర్థికంగా బాగుండి ఆధాయం పెరుగుతుంది. అయితే అనుకోని ఖర్చులు ఎక్కువగా ఉండవచ్చు కాబట్టి మితంగా ఖర్చులు పెట్టండి. అందరి సహకారంతో పనులు చక్కబెట్టుకొంటారు. మీ సలహాలు సూచనలు ఇతరులకు ఉపయోగపడి గుర్తింపు గౌరవాలు పొందుతారు. యజమానులకు వర్కర్లతో సమస్యలుండవచ్చును.

## మిధునం

మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

ఆర్థికంగా బాగుంటుంది. వ్యాపారవర్గాలకు అభివృద్ధి అవకాశాలు దొరకడం, ఆదాయం పెరుగుదల ఉంటుంది. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకొంటారు. పనులందు అనుకూలత ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. అధికారుల సహాయసహకారాలు వ్యాపారులు ఉద్యోగులకు ఉంటుంది. శుభకార్యాలు నిర్ణయం కావచ్చును.

## కర్కాటకం

పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

క్రొత్త వ్యాపార ప్రయత్నాలకు, కొత్త కాంట్రాక్టులు లీజుకు అనుకూల సమయము. వృత్తి వ్యాపారాలలో ఆదాయవ్యయాలు సరిపోతుంటాయి. అనుకున్న పనులను పట్టుదలగా పూర్తిచేస్తారు. బంధువర్గంలో నుండి అనారోగ్య వార్తలువింటారు. కోర్టు పనులు వాయిదా పడవచ్చును. బంధువర్గంతో జాగ్రత్తగా మెలగండి, తగాదాలు వచ్చే అవకాశమున్నది.

## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

వ్యాపారులు ఉద్యోగులపై అధికారుల దాడులుంటాయి. వృత్తిపరంగా పురోభివృద్ధి ఉంటుంది. వ్యాపారవర్గాలకు క్రొత్త ఆర్థికావకాశాలు, పెట్టుబడులు అవకాశాలుంటాయి. ప్రభుత్వ కార్యాలయాలలో పనులు అనుమతులు ఆలస్యముకాగలవు. రాజకీయవర్గాలకు నిరాశ ఉంటుంది. భూములు స్థిరాస్తుల విషయాలలో తొందరవద్దు.

## కన్య

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

వృత్తి వ్యాపారాలలో ఒడిదుడుకులు తగ్గి అభివృద్ధికరంగా ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. పెద్ద మొత్తాలలో పెట్టుబడులు పెట్టవద్దు. కోర్టు వ్యవహారాలు వాయిదాపడతాయి. ఉద్యోగులకు పనిసామర్థ్యం, అదనపు బాధ్యతలుంటాయి. మరియు అధికార వర్గానికి స్థాన మార్పులుండగలవు. ఓపికతో అనుకున్న పనులు సాధిస్తారు. ఉద్యోగప్రయత్నాలలో అవకాశాలు దొరుకుతాయి.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 15.03.2013 నుండి
తేది. 21.03.2013 వరకు

ఈవారం మేష వృషభమిథునరాశులలో చంద్రుడు, మేషంలో కేతువు, వృషభంలో గురువు, తులలో శనిరాహువులు, కుంభంలో బుధుడు, మీనంలో రవికుజ శుక్రులు సంచరిస్తారు.

### పంచాంగము :

శుక్ర మౌఢ్యమి జరుగుచున్నది.

### ఫాల్గుణమాస శుక్లపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 15 | శుక్ర | చతుర్థి | రా॥ గం.2.35వ॥ |
| తేది. 16 | శని | పంచమి | రా॥ గం.4.0వ॥ |
| తేది. 17 | ఆది | షష్ఠి | రా॥ గం.5.50వ॥ |
| తేది. 18 | సోమ | సప్తమి | పూర్తిగా |
| తేది. 19 | మంగళ | సప్తమి | ఉ॥ గం. 8.0వ॥ |
| తేది. 20 | బుధ | అష్టమి | ఉ॥ గం.10.8వ॥ |
| తేది. 21 | గురు | నవమి | ఉ॥ గం.11.56వ॥ |

## తుల

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

కొంత ఆర్థిక ఇబ్బందులుండినా ఆదాయలోపముండదు. ప్రముఖుల సహకారం పనులు జరుగుతాయి. పనులు జరుగుతున్నా టెన్షన్ ఎక్కువగా ఉంటుంది. క్రొత్త పెట్టుబడులకు, పార్టనర్లుగా చేరడానికి అవకాశాలు లభిస్తాయి. జరుగుతున్న ప్రభుత్వ పనులు కాంట్రాక్టులు పొడిగింపుకు అవకాశాలున్నాయి. ఉద్యోగులు అధికారులతో పబ్లిక్‌తో జాగ్రత్తగా మెలగండి.

## వృశ్చికం

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

చేపట్టిన పనులందు ఉదాసీనంలేకుండా గట్టి ప్రయత్నాలు చేస్తే నెరవేరుతాయి. వృత్తి నిర్వహణలో, వ్యాపారరంగంలో అవకాశాలు బాగుండి ఆధాయం పెరుగుతుంది. దేశవిదేశ ప్రయాణాలకు ఆహ్వానాలందుతాయి. కోర్టుకేసులందు కొంత అనుకూలత, రావలసిన బాకీలు లభించడం జరుగుతుంది. ఉద్యోగార్థులకు అవకాశాలుంటాయి.

## ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

ఆర్థికంగా బాగుండి ఆధాయం తృప్తికరంగా ఉన్నా అప్పుడప్పుడు స్వల్ప ఆర్థిక సమస్యలుంటాయి. వ్యాపార విస్తరణ, పెట్టుబడులకు అవకాశాలు దొరుకుతాయి. రావలసిన బాకీలు అందుతాయి. స్థిరాస్తుల క్రయవిక్రయాలపై దృష్టిపడుతుంది. పనులు సవ్యంగా జరుగుతున్నా అసంతృప్తి ఉంటుంది. అనవసర విషయాలలో తలదూర్చకండి. హామీలు ఇవ్వడం చేపట్టవద్దు.

## మకరం

ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

అనుకున్న పనులు సవ్యంగా జరుగుతూ అందరి సహకారం పొందుతారు. ప్రభుత్వ కార్యాలయాలలో పనులు, అనుమతులు లభిస్తాయి. ఉద్యోగులకు అధికారులకు స్థానమార్పు, అదనపు బాధ్యతలపైనబడతాయి. ముఖ్య వ్యవహారాలలో అనుభవజ్ఞుల సలహా పొందడం మంచిది. ఆరోగ్య విషయంలో, ఆహార విషయంలో జాగ్రత్త అవసరం.

## కుంభం

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

వృత్తిపరంగా ప్రాచుర్యము ప్రాముఖ్యతలు, వ్యాపారవర్గాలకు మంచి ఆర్థికావకాశాలు దొరుకుతాయి. ఆదాయం పెరుగుతుంది. కోర్టు వ్యవహారాలలో అనుకూలత, బిడ్డలకు ఉద్యోగ, వివాహాది శుభకార్య అవకాశాలు లభించే పరిస్థితి కలదు. పనులు అనుకున్న విధంగా పూర్తికాగలవు. ప్రభుత్వ అనుమతులు క్రొత్త కాంట్రాక్టులు లభించగలవు.

## మీనం

పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

చేపట్టిన పనులను సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారవర్గాలకు చిన్న ఆర్థిక ఇబ్బందులుంటాయి. వృత్తిపరంగా ప్రాచుర్యం పొందుతారు. క్రీడాకళా సాంకేతికశాస్త్ర రంగాల వారికి ప్రాముఖ్యత గుర్తింపు ఉంటుంది. ఆధాయం తృప్తికరం. గృహమార్పు ప్రయత్నాలు, స్థిరాస్తులు ఏర్పరుచుకొనే ప్రయత్నాలు చేస్తారు. దూరప్రయాణాలుంటాయి.

# "అమూల్య" వస్త్రదానం



వృద్ధమహిళలకు చీరను అందిస్తున్న టోనీ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8న నెల్లూరు జేమ్స్ గార్డెన్‌లోని అమూల్య స్వచ్ఛంధ సేవాసంస్థ వివిధ ప్రాంతాలలోని రోడ్ల పక్క జీవనం సాగించే మానసిక వికలాంగ, వృద్ధ మహిళలకు చీరలు, భోజన పొట్లాలు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా "అమూల్య" వ్యవస్థాపక అధ్యక్షులు పి.టోని మాట్లాడుతూ మహిళల మీద జరుగుతున్న హత్యాచారాలను నియంత్రించే పదునైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం రూపొందించి, అమలు చేయాలని కోరారు. రోడ్డుపక్క ఏ ఆధారం లేకుండా బతుకులు వెళ్ళదీస్తున్న మానసిక, వికలాంగ మహిళలను ప్రభుత్వం గుర్తించి వృద్ధాశ్రమాలలో చోటు కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అమూల్య సభ్యులు పి.సుధీర్, సుకుమార్, కుమార్, రాజేష్, ప్రమోద్, సందీప్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### కెఎన్ఆర్ స్కూల్లో
# శ్రీనివాసుని కల్యాణం

తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఆశ్రయం ఛారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో నెల్లూరు భక్తవత్సలనగర్‌లోని కెఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల్లో 9వ తేదీ రాత్రి స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేదపండితులు విష్ణువర్ధన్ మారుతి ఆచార్యులు, లక్ష్మీనృసింహమూర్తి ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవమూర్తులను కల్యాణవేదిక వద్దకు తీసుకొని వచ్చారు. మేళతాళాలతో, వేదమంత్రోచ్చారణలతో అమ్మవార్లకు మంగళధారణ చేశారు.

ఈ సందర్భంగా ప్రముఖ సంగీత విద్వాంసురాలు జె.బాలార్క ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వాకాటి విజయకుమార్‌రెడ్డి, బొల్లినేని శ్రీకాంత్‌నాయుడు, రమణ పాల్గొన్నారు.

# ఓ యువతా మేలుకో!



విజేతలకు బహుమతులందజేస్తున్న ముఖ్యఅతిథులు

బంజబంజ నెల్లూరులోని శ్రీనివాస స్కూలులో ఈ నెల 6న పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు "ఓ యువతా మేలుకో" అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులు ఎపిజెయు అధ్యక్షులు జాలి వాసుదేవనాయుడు, వాణిజ్యపన్నుల విశ్రాంత సహాయకమీషనర్ టంగుటూరి మహబూబ్‌లు విజేతలకు బహుమతులందించారు. స్కూలు కరస్పాండెంట్ అందెల శ్రీనివాసులు, "పినాకిని" అధ్యక్షులు మురళీమోహన్‌రాజు, సభ్యులు గోగులపల్లి రవి, ప్రభాకర్‌రాజు, గోవింద్‌నాయక్, అశోక్‌కుమార్, అల్తాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.




# పెళ్లి సంబంధాలు

## వధువు కావలెను

1. 1980 ఫిబ్రవరి 14 జననం. ఎత్తు 5'9". చదువు బి.టెక్.(కంప్యూటర్స్). ఉద్యోగం ఐ.టి.సి. ఇన్ఫోటెక్ లిమిటెడ్, కలకత్తా. జీతం నెలకు 50,000/-. ఆస్తి భాగం 5కోట్లు. తండ్రి డాక్టరు. తల్లి లెక్చరర్. స్వస్థలం ప్రొద్దుటూరుటౌన్. రెడ్డి కుటుంబం.
2. 1982 ఆగష్టు 17జననం. ఎత్తు 5'11". చదువు యం.టెక్., ఉద్యోగం సీనియర్ ఇంజనీర్, ప్రాడెక్టు డెవలప్‌మెంట్ - పూనా. జీతం నెలకు 60,000 రూపాయలు. ఆస్తి విలువ 2కోట్లు రైతు రెడ్డి కుటుంబం. స్వస్థలం గుంటూరు జిల్లా.
3. 1979 సెప్టెంబరు 23 జననం. ఎత్తు 5'9". చదువు బి.ఇ.(ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్). ఉద్యోగం అసిస్టెంట్ కన్సల్టెంట్ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, చెన్నై. జీతం నెలకు 50వేలు. ఆస్తి విలువ 50లక్షలు. తండ్రి రైల్వే రిటైర్డు ఉద్యోగి. రెడ్డి కుటుంబం. ప్రస్తుత నివాసం పొన్నేరి. తిరువళ్ళూరు జిల్లా.
4. 1983 మే 21 జననం. ఎత్తు 5'10". చదువు బి.ఇ.(ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్). ఉద్యోగం పట్నీ కంప్యూటర్స్ సిస్టమ్స్, చెన్నై. జీతం నెలకు రూ.55వేలు. ఆస్తి విలువ 2కోట్లు. వ్యాపార రెడ్డి కుటుంబం. కడపటౌన్.
5. 1980 డిసెంబరు 10 జననం. ఎత్తు 6'. చదువు బి.ఇ.(కంప్యూటర్స్). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. కంపెనీ ఐ సాఫ్ట్ హైదరాబాద్. జీతం నెలకు 85వేలు. ఆస్తి విలువ 2కోట్లు. స్వస్థలం కందుకూరు మండలం. ప్రకాశం జిల్లా. రెడ్డిరైతు కుటుంబం.



## వరుడు కావలెను

6. 1983 ఆగష్టు 12 జననం. ఎత్తు 5'2". చదువు బి.టెక్(ఐటి) ఉద్యోగం అక్సెంచర్ (హైద్రాబాద్). జీతం నెలకు 50వేలు. తండ్రి రిటైర్డు ఉద్యోగి. హైద్రాబాద్. స్వస్థలం కడపజిల్లా. రెడ్డి కుటుంబం. ఆస్తిభాగం 60లక్షలు.
7. 1983 ఫిబ్రవరి 9 జననం. ఎత్తు 5'31/2". చదువు బి.ఇ.(కంప్యూటర్ సైన్స్). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (ఒరెకల్) అమెరికా. ప్రస్తుత ఉద్యోగం ఇన్ఫోటెక్, చెన్నై. జీతం 50వేలు నెలకు. గ్రీన్‌కార్డ్ హోల్డర్. తండ్రి రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఎ.హెచ్). చిత్తూరుజిల్లా స్వస్థలం. రెడ్డి కుటుంబం.
8. 1987 ఆగష్టు 18 జననం. ఎత్తు 5'2". చదువు బి.టెక్(ఐటి). తండ్రి ఎ.పి.యస్.ఆర్.టి.సి. ఉద్యోగి. తండ్రి స్వస్థలం సీతారాంపురం మండలం. ప్రస్తుత నివాసం కావలి. మధ్యతరగతి రెడ్డి కుటుంబం. ఆస్తి భాగం పది లక్షలు.
9. 1985 సెప్టెంబర్ 25జననం. ఎత్తు 5'. బి.ఇ.(హానర్స్) బిట్స్‌పిలాని. ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ (ప్రైవేట్ సెక్టర్). జీతం నెలకు 45వేలు. హైదరాబాద్. తండ్రి హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లి., (ఉద్యోగం). స్వస్థలం కాకినాడ. రెడ్డి కుటుంబం. ప్రస్తుత నివాసం బొంబాయి.
10. 1985 ఫిబ్రవరి 16జననం. ఎత్తు 5'3". చదువు యం.యస్.(కంప్యూటర్స్) ప్రస్తుత ఉద్యోగం మార్కెటింగ్ ఆన్ రిపోర్ట్ డెవలపర్స్, ప్రస్తుతం నివాసం హైద్రాబాద్. స్వస్థలం కడపజిల్లా. తల్లి బ్యాంకు ఉద్యోగం. మధ్యతరగతి రెడ్డి కుటుంబం.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413, పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.
98480 34522
94406 39460.
పోస్ట్‌బాక్స్ నెం.4, C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ఫ్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.


PDF Compressor Free Version

# అభివృద్ధి పథంలో నెల్లూరు నగరపాలక సంస్థ







**కార్పొరేషన్ సాధారణ నిధుల నుండి :**
- రూ. 17.58 కోట్లతో రహదారుల నిర్మాణం
- రూ. 5.97 కోట్లతో డ్రైన్ల నిర్మాణం
- రూ. 135 లక్షలతో పైపులైన్ల నిర్మాణం
- రూ. 11.00కోట్లతో సిసి రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణం
- రూ. 11.45 కోట్లతో రోడ్లు మరియు డ్రైన్ల పనులు జరుగుచున్నవి
- రూ.28.00లక్షలతో గవర్నమెంట్ హాస్పిటల్ నుండి కరెంట్ ఆఫీస్ సెంటర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడమైనది
- రూ.19.00 లక్షలతో గాంధీనగర్ రిజర్వాయర్ నుండి ఆటోనగర్ వరకు పైపులైను వేయడం జరిగింది

**12వ ఆర్థిక సంఘ నిధులతో :**
- రూ. 996.00 లక్షలతో పనులు పూర్తి చేయడం జరిగింది

**13వ ఆర్థికసంఘ నిధులతో :**

2010-11 సంవత్సరమునకు చేపట్టిన పనులు:
- మురికి కాలువల నిర్మాణమునకు రూ.179.80 లక్షలు
- మంచినీటి సరఫరా పైపులైన్లు వేయుటకు రూ. 66.00లక్షలు
- క్లోరిన్ మోటార్లు కొనుగోలు చేయుటకు రూ.58.00 లక్షలు
- సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు రూ.35.00లక్షలు

**2011-12 సంవత్సరమునకు చేపట్టిన పనులు :**
- మురికి కాలువల నిర్మాణమునకు రూ.108.05 లక్షలు
- మంచినీటి సరఫరా పైపులైన్లు వేయుటకు 255.50 లక్షలు
- క్లోరిన్ మోటార్లు కొనుగోలు చేయుటకు రూ.61.50 లక్షలు
- సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు రూ. 54.00 లక్షలు
- జనరేటర్ కొనుగోలు చేయుటకు రూ. 30.00 లక్షలు

**2012 - 13 సంవత్సరమునకు చేపట్టిన పనులు :**
- మురికి కాలువల నిర్మాణమునకు రూ. 395.00 లక్షలు
- మంచినీటి సరఫరా పైపులైన్లు వేయుటకు రూ. 202.17 లక్షలు
- క్లోరిన్ మోటార్లు కొనుగోలు చేయుటకు రూ. 10.00 లక్షలు
- సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు రూ. 77.00 లక్షలు
- జనరేటర్ కొనుగోలు చేయుటకు రూ. 72.00 లక్షలు
- కార్పొరేషన్ ఆఫీసు నూతన భవన నిర్మాణం రూ. 1000 లక్షలు
- జాతీయ రహదారితో నెల్లూరు నగరమును అనుసంధానము చేయు లింకురోడ్ల నిర్మాణానికి రూ. 1847.56 లక్షలతో 8 పనులు చేపట్టి, 5 పనులు పూర్తి చేయడం జరిగినది. 3 పనులు జరుగుచున్నవి
- రూ. 120.00 లక్షలతో డైకస్‌రోడ్డులోని చేపల మార్కెట్ ఆధునీకరణ చేయుటం జరిగినది
- నెల్లూరులో లైలా తుఫాను వలన దెబ్బతిన్న రోడ్లు, డ్రైన్లు మరియు పైపులైను పునఃనిర్మాణం చేయుటకు రూ.619.00 లక్షలతో పనులు పూర్తి చేయడం జరిగినది

**ఎ.యస్.పి. గ్రాంట్ 10 - 11 :**
- 185 లక్షలతో 625కె.వి. కె.వి.ఎ జనరేటర్లను, హెడ్‌వాటర్ వర్క్స్ వద్ద ఏర్పాటు చేయడం మరియు ట్యాంకర్స్ ద్వారా మంచినీరు సరఫరా చేయుటకు

**షాపింగ్ కాంప్లెక్స్‌లు :**
- రూ. 55.00 లక్షలతో డైకస్‌రోడ్డులోని చేపలమార్కెట్ ముందు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయడం జరిగినది
- రూ. 55.00 లక్షలతో పి.సి. మార్కెట్, చిన్నబజార్ మొదటి అంతస్తు నిర్మాణం పూర్తి చేయడం జరిగినది
- రూ. 13.50 లక్షలతో వెంగళరావ్ నగర్‌లో షాపింగ్‌కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయడం జరిగినది
- రూ. 27.00 లక్షలతో స్టోన్‌హౌస్‌పేటలోని కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరిగినది.

## అభివృద్ధి కార్యక్రమాలు

**సిటిజన్ రిసోర్స్ సెంటర్స్:**
- రూ. 35.00 లక్షలతో వెంగళరావునగర్, ఋత్విక్ లే-అవుట్, ముత్యాలపాళెం, బంగళాతోట నందు సిటిజన్ రిసోర్స్ సెంటర్స్ నిర్మాణము పూర్తి చేయడం జరిగినది

**మునిసిపల్ రిజర్వు స్థలమునకు ప్రహరీగోడ నిర్మాణము :**
- రూ. 25.00లక్షలతో గాంధీనగర్, ఆదిత్యనగర్ మరియు వెంగళరావునగర్ నందు పనులు జరుగుతున్నవి
- రూ. 25.00లక్షలతో ముత్యాలపాళెం, లెక్చరర్స్ కాలనీ, ఋత్విక్ లే-అవుట్లనందు పనులు జరుగుచున్నవి
- నగరంలో గత సంవత్సరమున కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, డ్రైన్లు పునఃనిర్మించుటకు రూ.100.00 లక్షలతో పనులు త్వరలో ప్రారంభించుట జరుగుతుంది

**మెయింటెనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ రోడ్స్ నిధుల ద్వారా రూ. 1454.60 లక్షలతో క్రింది పనులు చేపట్టి పూర్తి చేయుట జరిగింది :**
- రూ.350.00 లక్షలతో రైల్వేస్టేషన్ నందు సిపిఐ ఆఫీసు వరకు సిమెంటురోడ్లు, డ్రైను, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుట
- రూ. 205.00 లక్షలతో కృష్ణపట్నం రోడ్డు నుండి రాజుపాళెం రోడ్డు వరకు ఎల్ఐసి కాలనీ మీదుగా బిటి రోడ్డు నిర్మించుట
- రూ. 79.00 లక్షలతో ఎన్‌హెచ్-5 నుండి రాజుపాళెం రోడ్డు వరకు సి.సి.రోడ్డు నిర్మాణం
- రూ. 40.00 లక్షలతో బిటి రోడ్డు నుండి వేదాయపాళెం రైల్వేస్టేషన్ వరకు సి.సి.రోడ్డు నిర్మాణం
- రూ. 178.00 లక్షలతో స్టోన్‌హౌస్‌పేట మెయిన్‌రోడ్డుకు సి.సి. రోడ్డు నిర్మించుట
- రూ. 154.00 లక్షలతో మినీబైపాస్‌రోడ్డు నుండి ముత్యాలపాళెం రోడ్డుకు సి.సి.రోడ్డు నిర్మాణం
- రూ. 85.00 లక్షలతో మినీబైపాస్‌రోడ్డు నుండి బ్యాంక్‌కాలనీ రోడ్డుకు బిటి రోడ్డు నిర్మాణం
- రూ. 90.00 లక్షలతో ఎన్‌టిఆర్ నగర్ మెయిన్‌రోడ్డుకు సి.సి.రోడ్డు మరియు డ్రైను నిర్మాణం
- రూ. 94.00 లక్షలతో మాగుంట అండర్‌బ్రిడ్జి నుండి అరవిందనగర్ రైల్వేరోడ్డు కల్వర్టు వరకు బిటి రోడ్డు
- రూ. 15.06 లక్షలతో రాజీవ్‌గాంధీ కాలవకట్ట మరియు సర్వేపల్లి కాలవకట్ట వద్ద సి.సి.రోడ్డు నిర్మాణం
- రూ. 14.00 లక్షలతో హరనాథపురంలో సి.సి లింకురోడ్డు నిర్మాణం
- రూ. 40.00లక్షలతో మినీబైపాస్‌రోడ్డు నుండి కెఎస్‌ఆర్ స్కూలు వరకు లెప్రసీ ఆసుపత్రి మీదుగా సిసి రోడ్డు నిర్మించుట
- రూ. 14.50 లక్షలతో రాంజీనగర్ 8వ వీధిలో సి.సి.రోడ్డు నిర్మించుట
- రూ. 60.00 లక్షలతో మినీబైపాస్ రోడ్డు నుండి మాగుంట లే-అవుట్‌లో బిటి రోడ్డు నిర్మించుట
- రూ. 35.50 లక్షలతో శ్రీహరి అపార్ట్‌మెంట్స్ వద్ద రిజర్వు స్థలంను అభివృద్ధి పరచుట

**ఏ.సి.డి.పి :**
- రూ. 99.82 లక్షలతో 27 పనులు పూర్తి చేయడం జరిగినది

**ఎంపి ల్యాడ్స్:**
- రూ. 16.00 లక్షలతో ఋత్విక్ లే-అవుట్ నందు సి.సి.రోడ్డు వేయడం జరిగినది

**జంక్షన్ అభివృద్ధి చేయుట:**
- రూ. 18.00 లక్షలతో పొదలకూరురోడ్డులో ప్రభుత్వ ఆసుపత్రి కూడలి వద్ద
- రూ. 31.00 లక్షలతో కరెంట్ ఆఫీసు సెంటర్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్ ఏర్పాటు చేయుట
- రూ. 10.50 లక్షలతో వేదాయపాళెం సెంటర్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్ ఏర్పాటు చేయుట

**ఎన్.ఎఫ్.డి.బి ఫండ్స్ సహాయంతో :**

భారతదేశంలో మొట్టమొదటిసారిగా...
- ఆధునిక చేపల మార్కెట్ నిర్మాణం రూ.120.00 లక్షలతో డైకస్‌రోడ్డులో నిర్మించడం జరిగినది
- నెల్లూరు మైపాడురోడ్డు నందు రెండవ చేపల మార్కెట్ రూ.100.00లక్షలతో నిర్మాణం చేపట్టడం జరుగుతుంది
- డైకస్‌రోడ్డులోని చేపల మార్కెట్‌లో మొదటి అంతస్థు నిర్మాణం మరియు హోల్‌సేల్ ప్లాట్‌ఫారమ్స్ రూ.70.00 లక్షలతో నిర్మాణం



**డా॥ టి.యస్.ఆర్.ఆంజనేయులు**
కమీషనర్

## నగరపాలక సంస్థ, నెల్లూరు


PDF Compressor Free Version







# మూ'వీ'క్షణం



## కండల 'బాహు'

హాలీవుడ్‌లో రాంబో మాదిరిగా 'బాహుబలి' సినిమాలో ప్రభాస్ భారీ కండలతో కనిపించబోతున్నాడు. ఆయన్ను చూస్తే ఈ కండలు పెంచడానికి ఎంత కష్టపడ్డాడోననిపిస్తుంది.

## చరణ్ 'అభిలాష'

30ఏళ్ళు పూర్తి చేసుకున్న చిరంజీవి 'అభిలాష' చిత్రాన్ని అదే యూనిట్‌తో రీమేక్ చేయాలని నిర్మాత కె.యస్.రామారావు ఆలోచన. చిరు ఒప్పుకోకుంటే చరణ్‌ను పెడతాడట.



## కాలువలో దూకిన నాని



సినిమాల్లో నటించేటప్పుడు హీరోలు చాలా ఇక్కట్లు పడాల్సి వస్తుంది. 'జెండాపై కపిరాజు' సినిమా షూటింగ్ స్పాట్‌లో నానికి అలాంటి అనుభవమే ఎదురైంది. అరగంట పాటు ఆయన మురికిగుంటలో ఉండేలా ఓ సీన్ చేశారు.

## లక్కీ సమంత

సమంతకు వద్దంటున్నా కూడా అవకాశాలు వచ్చి పడుతున్నాయి. బాలీవుడ్‌లో 'సింగం'కు సీక్వెల్‌గా రూపొందుతున్న 'సింగం-2'లో హీరోయిన్ ఛాన్స్ సమంతకు దక్కింది. అజయ్‌దేవగన్‌కు జోడీగా సమంత నటించనుంది.

## వింత 'షాడో'

వేసవిలో విక్టరీ వెంకటేష్ నటిస్తున్న 'షాడో' తెరమీదకు రానుంది. ఈ సినిమాలో వెంకటేష్ నటించిన కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను అలరించబోతున్నాయని ఫిలింనగర్‌లో పెద్ద టాక్. వెంకి కెరీర్‌లోనే ఇది భారీబడ్జెట్ సినిమా.





# గూడూరు డివిజన్ వార్తలు

## ఢిల్లీ ఉగాది పురస్కారాలకు గౌస్‌బాషా



గూడూరుకు చెందిన శ్రీ కాళిదాస కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ గౌస్‌బాషా ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు. కాళిదాస కళానికేతన్‌ను 50సంవత్సరాలు క్రమం తప్పకుండా నిర్వహించినందుకు గాను ఢిల్లీలోని తెలుగుకళా సంఘం ఎంపిక చేసింది. ఏప్రిల్ 5న ఉగాది పురస్కారాల సందర్భంగా ఆ సంఘ 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్‌భవన్‌లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో ఈ పురస్కారాన్ని గౌస్‌బాషాకు అందజేయనున్నారు. గౌస్ బాషా నటుడిగా, జర్నలిస్ట్‌గా, సినీ నిర్మాతగా బహుముఖ ప్రజ్ఞాశాలి. ఈయన కళాతృష్ణకు గౌరవసూచికంగా గూడూరుకే చెందిన సర్వకళామయ కళానికేతన్, కళాబంధు బిరుదుతో సత్కరించి వున్నది. 50ఏళ్ళ సుదీర్ఘ కాలం ఒక కళాసంస్థను నిర్విఘ్నంగా నిర్వహించిన ఈ ప్రతిభామూర్తిని ఢిల్లీలోని తెలుగు కళాసంఘం గౌరవించనుండడం ఆనందదాయకం. నెల్లూరీయులు, ప్రముఖ సినీనేపథ్యగాయకులు పద్మభూషణ్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం శ్రీ కాళిదాస కళానికేతన్ నిర్వహించిన పాటలపోటీలలో మొట్టమొదట బహుమతి పొందడం జరిగింది. గౌస్‌బాషాకు "లాయర్" అభినందనలు.

## మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు



స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పలు శివాలయాల్లో ప్రత్యేకపూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు అధికసంఖ్యలో ఆలయాలకు చేరుకుని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి లింగోద్భవ దర్శనం కోసం భక్తులు వేకువజామున బారులు తీరారు. గూడూరులోని శ్రీమూలస్థానేశ్వర శివాలయం, చెన్నూరులోని శివాలయం, నెల్లటూరులోని శివాలయం, మాళవ్యానగర్‌లోని ఆలయాల్లో భక్తులు ఉదయం నుండే పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో క్యూలైన్లో నిలుచుండిపోయారు. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నిరకాల ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గూడూరు నియోజకవర్గ సమన్వయకర్తగా పాశం సునీల్



సునీల్‌ను సన్మానిస్తున్న వైయస్ఆర్‌సీపీ నాయకులు

వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ గూడూరు నియోజకవర్గానికి సమన్వయకర్తగా ఎంపికైన మాజీ మున్సిపల్ ఛైర్మన్ పాశం సునీల్‌కుమార్ అన్ని విధాలా సమర్థవంతుడైన వ్యక్తి అని పలువురు ఆ పార్టీ నేతలు కొనియాడారు. 9వ తేదీ వైయస్ ఆర్‌సిపి నాయకుల, కార్యకర్తల సమావేశం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎల్లసిరి గోపాలరెడ్డి నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నేదురుమల్లి పద్మనాభరెడ్డి మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గానికి సంబంధించి పార్టీని అన్ని విధాలా ముందుకు తీసుకొనిపోగల సత్తా, చిత్తశుద్ధిగల వ్యక్తి సునీల్‌కుమార్ అన్నారు. సునీల్ కుమార్‌కు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడం శుభపరిణామమని రానున్న ఎన్నికల్లో అందరూ కలసికట్టుగా పార్టీని ప్రజల వద్దకు తీసుకొనివెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైయస్ఆర్‌సి పార్టీకి బ్రహ్మరథం పడతారని, రాష్ట్రంలో వైయస్ఆర్ పాలన వస్తుందని ప్రజల హర్షధ్వానాల మధ్య తెలిపారు. గూడూరు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గురుతర బాధ్యతను అప్పగించినందుకు పార్టీకి, అధినాయకులకు రుణపడి ఉంటానన్నారు. పార్టీని గ్రామస్థాయి నుండేకాకుండా బూత్‌లెవల్ స్థాయి నుండి పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తనను నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించేందుకు కృషి చేసిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎల్లసిరి గోపాలరెడ్డి, ఇతర పెద్దలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గూడూరు, కోట, చిల్లకూరు, వాకాడు, చిట్టమూరు మండలాల వైకాపా నాయకులు మల్లు విజయకుమార్‌రెడ్డి, నల్లపరెడ్డి వినోద్‌కుమార్, వేమారెడ్డి శరత్‌చంద్రారెడ్డి, నేదురుమల్లి ఉదయశేఖర్‌రెడ్డి, వంకా రమణయ్యలతో పాటు మెట్టు రాధాకృష్ణారెడ్డి, గూడూరు రాజేశ్వరరెడ్డి, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, నాసిన నాగులు, మధురెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, తుమ్మల రాజశేఖర్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



గూడూరు మండలంలో జరిగే రెవెన్యూ సదస్సులను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు మండల తహశీల్దార్ వై. మైత్రేయ ఆయా గ్రామాల ప్రజలను కోరారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో రెవెన్యూ గ్రామసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ సమస్యలను ఆయా తేదీలలో జరిగే రెవెన్యూ సదస్సుల్లో పాల్గొనే అధికారుల దృష్టికి తీసుకొనివచ్చి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఆయన కోరారు. తొలిరోజు 12వ తేదీ నుండి ప్రారంభమైన ఈ సదస్సులు 15న పాత తుంగపాళెం, నాయుడుపాలెం, చెన్నూరు-2, తిప్పవరప్పాడు, 16న కందలి, చెమిర్తి, 19న తిరువెంగమాలపల్లి, తిరుపతిగారిపల్లి, రెడ్డిగుంట, కొమ్మనేటూరు, 20న ఎస్ఎస్ కండ్రిగ, నెర్నూరు, పుట్టమరాజువారి కండ్రిగ, గొల్లపల్లి, 21న నెల్లటూరు, మంగలపూరు, 22న పాలిచెర్ల, పాలిచెర్లరాజుపాళెం, 23న పడమర గూడూరు, దీవిపాళెం, ఈవిఆర్ పల్లి, వేములపాళెం, 28న వెందోడు, కాండ్ర, 30న కొండాగుంట, తిమ్మసముద్రం, వెంకటేశుపల్లి, ఏప్రిల్2న అయ్యవారిపాళెం, 3న తూర్పుగూడూరు, పోటుపాళెం, పురటిపాళెం గ్రామాల్లో నిర్వహిస్తామని, ఆయా గ్రామాల ప్రజలు తమ రెవెన్యూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొనివచ్చి పరిష్కరించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పి.వేణుగోపాలరావు, డి.టి.సారంగపాణి, ఆర్ఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మీట్ అండ్ గ్రీట్‌లో
# కొండూరు పూజితకు సత్కారం


ఒబామాతో పూజిత
పూజితను సత్కరిస్తున్న యం.వెంకయ్యనాయుడు

చిన్నవయుసులోనే తన అద్భుత కార్యక్రమాలతో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రశంసలు సైతం ప్రత్యక్షంగా అందుకున్న నెల్లూరుజిల్లాకు చెందిన విద్యార్థిని కొండూరు పూజితను ఈ నెల 10వ తేదీ చెన్నైలోని ఆంధ్రాక్లబ్‌లో జరిగిన మీట్ & గ్రీట్ కార్యక్రమంలో పెద్దలు యం.వెంకయ్యనాయుడు, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ సి.యం.కె.రెడ్డి, కె.నరసారెడ్డి, కె.అనిల్‌కుమార్‌రెడ్డి, సింగీతం శ్రీనివాసరావు, వెన్నెలకంటి, తుంగా శివప్రభాత్‌రెడ్డి వంటి వారు ఘనంగా సత్కరించారు. పూజిత తండ్రి డాక్టర్ కొండూరు ప్రభాకర్ విజయ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంక్ ఇన్‌ఛార్జ్‌గా పని చేస్తున్నారు. భారతదేశంలో ఆహారభద్రత, నిలువ, రవాణా వంటి విషయాలలో నెలకొన్న లోపాలు, వాటి నివారణ వంటి అంశాలపై ఆమె తీవ్రంగా అధ్యయనం చేసింది.












Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.